ప్రజాశక్తి

ఆదివారం 5 మార్చి 2023 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



సిఎండికి వినతిపత్రం ఇస్తున్న బాబూరావు, కాశీనాథ్, రమణరావు

విద్యుత్ సర్దుబాటు చార్జీలపై సిపిఎం నిరసన



సైన్స్ ఎక్స్‌పో ముగింపులో మాట్లాడుతున్న కలెక్టర్ డిల్లీరావు

నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలి



ఆర్ట్ గ్యాలరీని పరిశీలిస్తున్న ఆకాశవాణి మాజీ డైరెక్టర్ కృష్ణకుమారి

మహిళల పట్ల వివక్ష రూపుమాపాలి



కూచిపూడి నృత్యం చేస్తున్న కళాకారిణులు

కూచిపూడి గడ్డపై అందెల రవళుల సవ్వడి

వార్తలు మెయిన్, టాబ్లాయిడ్ లోపలి పేజీల్లో

టిడ్కో గ హాల రిజిస్ట్రేషన్లు వేగవంతం

- కృష్ణా కలెక్టర్ రంజిత్ బాషా ఆదేశం
- గుడివాడలో ఎంఎల్‌ఎ కొడాలితో కలిసి నిర్మాణాల పరిశీలన

ప్రజాశక్తి - గుడివాడ : టిడ్కో గ హాల రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయాలని కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు. శనివారం గుడివాడలో ఎంఎల్‌ఎ కొడాలితో కలిసి టిడ్కో గృహాలు, జగనన్న ఇళ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాషా మాట్లాడుతూ మల్లాయిపాలెం టిడ్కో గహాలు, జగనన్న లేఅవుట్లలో గహ నిర్మాణాలు మొత్తం 16 వేల మందికి గహ వసతి కల్పనతో ఈ ప్రాంతం మినీ గుడివాడగా రూపొందుతుందని పేర్కొన్నారు. మల్లాయిపాలెం టిడ్కో లేఅవుట్లో గహ నిర్మాణాలు, రోడ్లు, డ్రైనేజ్, తాగునీటి పనులు తుది దశకు చేరుకున్నాయన్నాయన్నారు. మరో పది రోజుల్లో పూర్తి చేసి ఈ నెలలోనే ముఖ్యమంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు గ హాలు అందజేస్తామని తెలిపారు. టిడ్కో లేఅవుట్లో మొత్తం రూ.36.60 కోట్లతో చేపట్టిన మౌలిక వసతుల అభివద్ధి పనులు 90 శాతానికిపైగా పూర్తయ్యాయన్నారు. టిడ్కో గ హ లబ్ధిదారుల్లో 7,328 మందికి బ్యాంకు రుణాలు మంజూరు లక్ష్యం కాగా, ఇప్పటి వరకు 5,684 మందికి రూ.157.85 కోట్లు బ్యాంకు రుణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. మిగితా వారికి ఈనెలలోనే బ్యాంకులు రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకు సుమారు 6 వేల మందికి టిడ్కో గ హాలు రిజిస్ట్రేషన్లు చేయగా, మిగతా వారికి రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఎంఎల్‌ఎ కొడాలి నాని మాట్లాడుతూ ఈనెల 22న ఉగాదినాడు టిడ్కో గహాలు ప్రారంభించేందుకు నిర్ణయించారని, అయితే ఈనెల 14 నుంచి అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో వాయిదా పడితే ఏప్రిల్ మొదటి వారంలో ఈ కార్యక్రమం ఉండే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ టిడ్కో పీడీ చిన్నోడు, డైరెక్టర్లు పి.రాఘవరావు, కె.నాగేశ్వరి, ఆర్డీఓ పద్మావతి, ఎల్‌ఎం సాయిరామ్, మున్సిపల్ కమిషనర్ బి.మురళీకృష్ణ, జిల్లా రిజిస్ట్రార్ ఉపేంద్రరావు, డిఆర్‌డిఏ పీడీ పీఎస్‌ఆర్ ప్రసాద్ పాల్గొన్నారు.



గుడివాడలో టిడ్కో గృహాలను పరిశీలిస్తున్న కలెక్టర్ పి.రంజిత్ బాషా, చిత్రంలో ఎంఎల్‌ఎ కొడాలి నాని తదితరులు

పోలవరం కాల్వ కట్టపై మట్టి మాఫియా కన్ను

- నున్న ప్రాంతంలో యథేచ్ఛగా అక్రమ తవ్వకాలు
- ప్రమాదం పొంచి ఉందని రైతుల్లో ఆందోళన

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : పోలవరం ప్రాజెక్టుపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో మట్టి మాఫియా రెచ్చిపోతోంది. పోలవరం కుడి ప్రధాన కాల్వ గట్టును తవ్వి అక్రమ మైనింగ్ నిర్వహిస్తోంది. రాత్రి సమయాల్లోనే కాకుండా పగటిపూట కూడా అక్రమంగా మట్టిని రవాణా చేస్తూ మాఫియా లక్షల రూపాయలు ఆర్జిస్తోంది. పోలవరం కుడి ప్రధాన కాల్వ విజయవాడ నగరానికి అతి సమీపంలో ఉంది. రాష్ట్ర విభజన తర్వాత నగరం వేగంగా అభివద్ధి చెందుతోంది. ఎన్టీఆర్, కష్ణా జిల్లాల్లోని పలు గ్రామాల్లో రియల్ ఎస్టేట్ వెంచర్లు భారీగా వస్తున్నాయి. దీంతో వెంచర్లలో మట్టిని నింపేందుకు రియల్ ఎస్టేట్ నిర్వాహకులతో మట్టి మాఫియా ఒప్పందాలు కుదుర్చుకుంది. వారి ఒప్పందాలను అనుసరించి మాఫియా రాత్రీ పగలు తేడా లేకుండా టిప్పర్ల ద్వారా పోలవరం కాల్వ కట్ట మట్టిని అక్రమంగా తవ్వి రవాణా చేస్తోంది. అందుకోసం ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని నున్న, కష్ణాజిల్లా గన్నవరం మండలం సూరంపల్లి, గొల్లనపల్లిలలో మట్టి మాఫియా అక్రమంగా మైనింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. సంబంధిత శాఖ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోని మట్టి మాఫియా ఇష్టానుసారంగా కాల్వ కట్టను తవ్వి అక్రమ మైనింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. పోలవరం ప్రాజెక్టులో భాగంగా విజయవాడ నుంచి రాజమహేంద్రవరం వరకు కాల్వ కట్టపై నాలుగు వరుసల రహదారిని నిర్మించడం ద్వారా విజయవాడపై ట్రాఫిక్ ఒత్తిడిని తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. వివిధ కారణాల వల్ల గత మూడున్నరేళ్లుగా ఈ ప్రతిపాదిత రోడ్డు పనులు నిలిచిపోయాయి. రాజమహేంద్రవరం నుంచి విజయవాడ వరకు కాల్వ తవ్వకంలో కాల్వ గట్టుపై భారీఎత్తున మట్టిని పోశారు. కాగా మట్టి మాఫియా మాత్రం పోలవరం కాల్వ కట్టను దిగువకు సైతం ఎస్కవేటర్లతో తవ్వి వివిధ ప్రాంతాలకు తరలించి భారీగా సంపాదిస్తోంది. కొన్నేళ్లుగా మాఫియా రాత్రిపూట కాల్వ కట్టను తవ్వగా, ప్రస్తుతం పగటిపూట కూడా తవ్వుతూ బహిరంగంగా రవాణా చేస్తోంది. అక్రమ మైనింగ్ వ్యవహారం పోలవరం ప్రాజెక్టు అధికారులకు తెలిసినా పట్టించుకోవడంలేదనే విమర్శలున్నాయి. సంబంధిత అధికారులు మాఫియాతో కుమ్మక్కయ్యారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

కాల్వ గట్లు ఎత్తు తగ్గుతోంది



అక్రమంగా మట్టి తవ్వుతున్న దృశ్యం

అక్రమ తవ్వకాలతో కాల్వ గట్ల ఎత్తు క్రమంగా తగ్గి సమీప గ్రామాలకు, వ్యవసాయ, ఉద్యానవన తోటలకు ప్రమాదకరంగా మారనుంది. పలుమార్లు పోలవరం ప్రాజెక్టు అధికారులకు గ్రామస్తులు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయింది. పోలవరం కుడి ప్రధాన కాల్వ గట్లకు ఇరువైపులా నిరంతరాయంగా తవ్వకాలు జరుగుతున్నాయి. అక్రమ మైనింగ్ కార్యకలాపాలపై కొందరు రైతులు మట్టి మాఫియాను ప్రశ్నించగా, వారు దురుసుగా సమాధానాలు చెబుతూ, కొన్నిసార్లు వారితో వాగ్వాదానికి దిగుతున్నారు. ఈ విషయమై అధికారులు ఎఇ, డిఇఇలకు సమాచారం ఇచ్చినా చర్యలు చెప్పట్లేదని రైతులు వాపోతున్నారు. కాల్వ కట్టను అక్రమంగా తవ్వకాలు జరిపి మట్టిని తరలిస్తున్నప్పటికీ పోలీసు శాఖ అధికారులు కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదని రైతులు ఆరోపిస్తున్నారు. కాగా పోలవరం ప్రాజెక్టు అధికారులు రోడ్డు నిర్మాణం కోసం కాల్వకు ఇరువైపులా తవ్విన మట్టిని కుప్పగా వేశారు. కానీ, కాల్వ గట్టు అక్రమ మైనింగ్‌తో రోడ్డు నిర్మాణం జరిగే అవకాశం కూడా లేదనే వ్యాఖ్యాలు కూడా వినవస్తున్నాయి.

కాల్వ గట్ల తవ్వకాలను అడ్డుకునేందుకు గనులు, భూగర్భ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేయడం లేదు. ఎవరైనా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తే, తక్షణమే ఈ సమాచారం మాఫియాకు చేరుతోందని స్థానికులు చెబుతున్నారు. శని, ఆదివారాల్లో తనిఖీలకు వస్తున్నా ఆయా రోజుల్లో మట్టి మాఫియా తమ కార్యకలాపాలను నిలిపివేసినట్లు చెబుతున్నారు.

గోరుముద్ద, రేషన్ పంపిణీలపై ప్రత్యేక దృష్టి

రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మి రెడ్డి

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : జిల్లాలో జగనన్న గోరుముద్ద పథకం, రేషన్ బియ్యం పంపిణీ, అంగన్వాడీ కేంద్రాలను మరింత సమర్ధవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు ఇ.లక్ష్మి రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. నగరంలోని న్యూ రాజరాజేశ్వరిపేట ప్రాంతంలో రేషన్ షాపులను, ఏండియు వాహనాల ద్వారా నిత్యావసర సరుకుల వస్తువుల పంపిణీ, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలో గోరుముద్ద పథకం అమలును ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 5 లక్షల 63 వేల పైగా తెల్ల రేషన్ కార్డులు 23,000 వేల మంది అంత్యోదయ రేషన్ కార్డు దారులకు బియ్యం పంపిణీ పారదర్శకంగా నిర్వహించాలన్నారు. వాంబే కాలనీలోని డాక్టర్ దక్షిణామూర్తి పాఠశాలలో అమలు చేస్తున్న జగనన్న గోరుముద్ద పథకాన్ని పరిశీలించారు. ఈకార్యక్రమంలో జిల్లా పౌర సరఫరా అధికారి కోమలిపద్మ, మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.ఉమాదేవి, సిడిపివో టి.నాగమణి, సూపర్ వైజర్ ప్రశాంతి, తూనికలు కొలతల శాఖ అధికారి శ్రీకాంత్, సహాయ సరఫరా అధికారులు కె.శ్రీలక్ష్మి, సిహెచ్ ధనుంజయరెడ్డి పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న లక్ష్మిరెడ్డి

పెరటికోళ్ల పంపిణీ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల పరిషత్ కార్యాలయం నందు డ్వాక్రా మహిళలకు కోళ్లను శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయ భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వైస్ ఎంపీపీ రాబర్ట్, రెడ్డిగూడెం ఎంపీటీసీ సభ్యులు కుప్పిరెడ్డి వరప్రసాద్ రెడ్డి, రామినేని వీరాస్వామి నాయుడు, సీనియర్ నాయకులు పాటిబండ్ల సత్యం పాల్గొన్నారు.

మద్యం మత్తులో గడ్డిని తగలబెట్టిన ఆకతాయిలు

ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్ : అజిత్‌సింగ్‌నగర్ ప్రాంతంలో గల వాంబే కాలనీ పరిసర ప్రాంతాలలో జి బ్లాక్‌లోని రైల్వే స్థలంలో శుక్రవారం రాత్రి సుమారు పదిగంటల 30 నిముషాల సమయంలో గంజాయి బ్యాచ్, బ్లేడ్ బ్యాచ్‌లు రైల్వేశాఖకు సంబంధించిన స్థలాల్లో మద్యం సేవించి మత్తులో ఎండుగడ్డికి నిప్పు అంటించారు. దీంతో మంటలు బాగా వ్యాప్తించడంతో గమనించిన స్థానికులు నున్న పోలీస్ స్టేషన్ కి ఫోన్ చేయగా, వెంటనే స్పందించిన పోలీస్ సిబ్బంది, నైట్ బీట్‌లో ఉన్న ఏఎస్ఐ కోటేశ్వరరావు నున్న ఫైర్ స్టేషన్‌కు ఫోన్ చేసి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఇదే తరహాలో గతంలో అనేకసార్లు జరిగిందనీ, దీనిపై ఉన్నతాధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

నేడు విశ్వనాథం కాంస్య విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేట పట్టణానికి 24 ఏళ్ళ సర్పంచ్ గా పనిచేసి జగ్గయ్యపేటకు నీరు, విద్యుత్తు, రోడ్లు అందించిన మహనీయుడు దివంగత సర్దార్ సామినేని విశ్వనాథం విగ్రహాన్ని ఆదివారం ఆవిష్కరించనున్నట్లు పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆర్టీసీ బస్టాండ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన విశ్వనాథం విగ్రహ పనులను పరిశీలించారు. అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు మాట్లాడుతూ విజయవాడ కంటే ముందుగా గ్రామ పంచాయతీగా ఏర్పడిన జగ్గయ్యపేటకు 24 ఏళ్ల ఏక చత్రాధిపత్యంగా సర్పంచ్‌గా పనిచేసిన అభివద్ధి ప్రదాత సర్దార్ సామినేని విశ్వనాథం అని తెలిపారు.

అహింసా మారథాన్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ : ప్రపంచ విశ్వశాంతిని కోరుతూ జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే జితో రన్‌లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులై జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు కోరారు. విశ్వశాంతిని కోరుతూ ఏప్రిల్ 2వ తేదీన జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న అహింసా మారథాన్‌కు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు శనివారం ఆయన కార్యాల యంలో విడుదల చేశారు. జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ విజయవాడ చాప్టర్ చీఫ్ సెక్రటరీ మనీష్ దోషి, చైర్మన్ అశోక్ గోలీషా, మహిళా విభాగం చైర్మన్ త్రప్తి జైన్, చీఫ్ సెక్రటరీ సంగీత నీనావర్త్, మీడియా కో ఆర్డినేటర్ ప్రవీణ్ రంత పాల్గొన్నారు.

కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఆత్మహత్యలు నివారించాలని నిరసన

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : కార్పొరేట్ విద్యా సంస్థల్లో విద్యార్థుల ఆత్మహత్యలను అరికట్టాలని , చైతన్యనారాయణ విద్యా సంస్థల గుర్తింపు రద్దు చేయాలని, విద్యార్థుల ఆత్మహత్యలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఆత్మహత్యలు అరికట్టాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యూ, ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో నగరంలోని లెనిన్ సెంటర్ వద్ద శనివారం సాయంత్రం నిరసన కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఎం.సోమేశ్వరరావు, పిడిఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు గనిరాజు, పిడిఎస్‌యూ నగర అధ్యక్షులు ఐ.రాజేష్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.



గ్యాస్ ధరల పెంపుపై నిరసనల హోరు

ప్రజాశక్తి-విజయవాడ : పెరిగిన గ్యాస్ ధరను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో రాణిగారితోట 17వ డివిజన్, కృష్ణలంక 22వ డివిజన్‌లో శనివారం వేర్వేరు చోట్ల ధర్నా జరిగింది. గ్యాస్ ధరలను రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని, కేంద్రంలోని బిజెపి-మోడీ డౌన్ డౌన్ అంటూ ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. కేంద్రంలోని మోడీ వినియోగదారుడిపై ధర రూపంలో గ్యాస్ బండ భారం మోపాడని, అలాగే గ్యాస్ కొనలేక తిరిగి కట్టెల పొయ్యే గతి అన్నట్లుగా పొయ్యి పెట్టి వంట చేస్తూ చేసిన ప్రదర్శన విశేషంగా ఆలోచింప చేసింది. కార్యక్రమానుద్దేశించి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరను వెంటనే రద్దు చేయాలని, లేనట్లయితే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోసిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పుప్పాల కృష్ణ, పార్టీతూర్పు సిటీ కమిటీ నాయకులు బత్తుల చిన్నారావు, టి చంద్రశేఖర్, డి వరప్రసాద్, వై కృష్ణ, కె వెంకటేశ్వర్లు, టి రమాదేవి, ఈశ్వరరావు, మోహన్‌రావు, విజ్జి గురుమూర్తి, వాజా శ్రీనివాసరావు, తాతాసాంబయ్య, కాయల లక్ష్మణరావు, టి తాండవకృష్ణ, వి దమయంతి, వాజ ఆరతి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ :** ఐద్వా డివిజన్ కమిటీల ఆధ్వర్యాన విజయవాడలోని 58, 60, 61, 63, 64 డివిజన్లలో శనివారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో ఐద్వా జిల్లా కార్యదర్శి కె.శ్రీదేవి, సెంట్రల్ కార్యదర్శి జి.ఝాన్సీ, అధ్యక్షురాలు కె.సరోజ మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చినప్పుడు రూ.480 ఉన్న గ్యాస్ ధర ఇప్పుడు రూ.1150 పెరిగిందని అన్నారు. గ్యాస్ ధరలను పెంచిన ఘనత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కమర్షియల్ సిలిండర్ ధరను ఒకేసారి రూ.350 పెంచడంతో ప్రజలపై మరింత భారం పడుతుందన్నారు. మహిళాదినోత్సవం కానుకగా దేశంలోని మహిళలందరికీ గ్యాస్ ధర పెంచారని ఎద్దేవా చేశారు. మహిళా సాధికారత నాయకుల మాటలకే పరిమితం అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో సుజాత, దేవికుమారి, షకీలా, విజయలక్ష్మి, అరుణ, రత్న కుమారి, పిచ్చమ్మ, నిర్మల, సావిత్రి, మాధవి, పద్మశ్రీ, భవానీ పాల్గొన్నారు. **ప్రజాశక్తి - భవానీపురం :** సితార సెంటర్లో సిపిఎం, ఐద్వా పశ్చిమ సిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి బోయి సత్యబాబు పాల్గొని మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చినప్పుడు రూ. 450లు ఉండే గ్యాస్ బండ ధర నేడు రూ. 1150లకు పెంచేశారని, దీంతో పేద, మధ్య తరగతి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. ఈ నిరసన కార్యక్రమంలో ఐద్వా పశ్చిమ సిటీ అధ్యక్షురాలు కుండనాల శేషుమణి, ఐద్వా నగర అధ్యక్షురాలు కుండనాల శేషుమణి, సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి, కార్పొరేటర్ బి. సత్యబాబు, 44వ డివిజన్ కార్యదర్శి ఆర్. మోహన్, 45వ డివిజన్ కార్యదర్శి ఏ. శ్రీనివాస్, ఐద్వా నాయకులు విక్రం లక్ష్మి, జి. మాధవి, పుల్లారావు, సుదర్శన్, కాంతారావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - వన్‌టౌన్ :** పశ్చిమ నియోజకవర్గంలోని 50, 51 డివిజన్లలో ఐద్వా పశ్చిమ సిటీ ఆధ్వర్యంలో స్థానిక మహిళలతో కలిసి నిరసన కార్యక్రమాలు జరిగాయి. 50వ డివిజన్ క్వారీ ప్రాంతంలో ఐద్వా పశ్చిమ సిటీ కార్యదర్శి గాదె ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో, 51వ డివిజన్ ఆంజనేయ వాగు సెంటర్ ప్రాంతంలో సిపిఎం పశ్చిమ సిటీ నాయకులు ఎస్. సూరిబాబు ఆధ్వర్యంలో గ్యాస్ బండలతో వినూత్న నిరసన కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమాలలో 50వ డివిజన్‌కు చెందిన ఐద్వా నాయకులు గాదె ఆదిలక్ష్మి, రవణమ్మ, వెంకటరత్నం, స్వప్న, స్థానిక మహిళలు అలాగే 51వ డివిజన్‌లో వెంకటరత్నం, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **పెనమలూరు :** సిపిఎం ఆధ్వర్యంలో వైఎస్సార్ తాడిగడప మున్సిపాలిటీ పరిధిలోని మానికొండ సుబ్బారావు అండ్, సూర్యవతి కార్మికుల కార్యాలయం వద్ద శనివారం నిరసన కార్యక్రమం జరిగింది. సిపిఎం కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు మాట్లాడారు. ఇతర దేశాల్లో క్రూడాయిల్ ధరలు తగ్గుతుంటే మనదేశంలో గ్యాస్, పెట్రోల్,డీజిల్ ధరలు తగ్గించాల్సింది పోయి పెంచుకుంటూ పోతుండటం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాల ధరలను ఇబ్బడిముబ్బడిగా పెంచేస్తుండటం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె ఖాసీం, ఎస్కె మస్తాన్ వలి, గోపిరెడ్డి, నరసయ్య, ఉయ్యూరు సందీప్, మరీదు భాస్కరరావు, పుసులూరి పాతాల లక్ష్మీదుర్గ, బి.భవాని, విసం రవణమ్మ, సిహెచ్ భవాని, సిహెచ్ కోటేశ్వరమ్మ, దాసరి రమణమ్మ, ఉప్పాడ ఈశ్వరి, ముందూరి దివ్య, మారోజు వాణి, మారోజు మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.


కృష్ణలంకలో...


ఒకటో డివిజన్‌లో...


61వ డివిజన్‌లో...


వన్‌టౌన్‌లో...


64వ డివిజన్‌లో...


తాడిగడపలో...



వన్‌టౌన్‌లో...

ఎన్‌టిటిపిఎస్‌లో భద్రతా వారోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : జాతీయ భద్రతా వారోత్సవాలలో భాగంగా భద్రత వారోత్సవాలను ఛీఫ్ ఇంజనీర్ పి అశోక్‌కుమార్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి పటిష్టమైన భద్రతా సూచనలను సలహాలను పాటించాలని సూచించారు. ప్రాణ నష్టం జరుగుకుండా సంస్థ ప్రగతి పథంలో పయనించడానికి పాటుపడాలన్నారు. భద్రత జీవన విధానంలో ఒక భాగం కావాలన్నారు. బొగ్గు సంభాళింపు విభాగ ఇంజనీర్ సుబ్బారావు మాట్లాడుతూ బొగ్గు సంభాళింపు విభాగం నందు పనిచేయుచున్న వారు బొగ్గు దుమ్ములో ఎక్కువగా ఉండవలసి వస్తుందన్నారు. తప్పనసరిగా మాస్కులు ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కర్మాగారాల మేనేజర్ సుబ్రహ్మణ్యం ఇంజనీర్లు కెవి రాజారావు, టివి భాస్కరరరావు, జవహర్ కృష్ణారావు, సురేష్‌బాబు పాల్గొన్నారు.

వలస కార్మికుడు మృతి

ప్రజాశక్తి- గంపలగూడెం : మహారాష్ట్ర నుండి గంపలగూడెం మండలానికి మిర్చి కోతకు వచ్చి తిరుగు ప్రయాణంలో ఇంటికి వెళ్తున్న వలస మహిళా కూలీ మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. మహారాష్ట్ర చంద్రపూర్ జిల్లా గుంజవహి గ్రామానికి చెందిన బరుబై బాపూజీ రౌతు (49)అనే వలసకూలి రెండు నెలలు కాలం పాటు మండలంలోని లింగాల గ్రామంలో పనులు చేసి తిరిగి ఇంటికి వెళ్లేందుకు శనివారం తెల్లవారుజామున తిరుగు ప్రయాణమయ్యారు. ఖమ్మం జిల్లా మధిరలో ఉదయం ఏడున్నర గంటలకు పాసింజర్ ట్రైన్ ఎక్కే సమయంలో పొరపాటున జారి పడిపోయి అక్కడికక్కడే మృతి చెందింది. ఈ విషయమై ఖమ్మం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి శాంతినగర్‌లోని ఒక ఇంటిలో కిలో గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు ఏసిపి హనుమంతరావు తెలిపారు. శనివారం ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొంతమంది యువకులు పుట్టినరోజు పేరుతో హంగామా చేస్తున్న విషయం తెలుసుకున్న పోలీసులు వారి వద్దకు వెళ్లగా గంజాయితో ఉన్న యువకులను స్టేషన్‌కు తరలించామన్నారు. వీరిలో గంజాయి తరలించేవారిని గంజాయిని విక్రయించేవారిని వీరికి ఇంటి యాజమానికి గల సంబంధాన్ని విచారణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీను ఉన్నారు.

నేడు విద్యుత్ బిల్లులు చెల్లించొచ్చు

ప్రజాశక్తి-విజయవాడ : విద్యుత్ బిల్లులు ఆదివారం యదావిధిగా కట్టించుకోవడం జరుగుతుందని, వినియోగ దారులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజయవాడ ఎపిసిపిడిసిఎల్ ఆపరేషన్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజినీర్ (ఎస్ఇ) ఎ మురళిమోహన్ తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ...ఆదివారం సెలవు రోజు అయినప్పటికీ.. .జిల్లాలోని అన్ని విద్యుత్ రెవెన్యూ కార్యాలయాలు యదావిధిగా పని చేస్తాయన్నారు. విద్యుత్ సంస్థ కల్పించిన వివిధ మార్గాల ద్వారా బిల్లులను చెల్లించుకోవచ్చునని అన్నారు.

చదువుతోనే బాలికలకు సమాజంలో గుర్తింపు

ప్రజాశక్తి-ఏ.కొండూరు : ఉన్నత చదువులు చదవడం ద్వారానే బాలికలకు సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని చదువును నిర్లక్ష్యం చేసేవారు సమాజంలో గుర్తింపు పొందలేరని ఎన్టీఆర్ జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ కోఆర్డినేటర్ జి. మహేశ్వరావు అన్నారు శనివారం ఏ కొండూరు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జరిగిన యానివర్స్ డే, ఫేర్వెల్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చదువుపై దష్టి సారించి పట్టుదలతో చదివిన వారు అనేక రంగాలలో గుర్తింపు పొంది తమ లక్ష్యాలను చేరుకోగలుగుతారన్నారు. చదువులో ప్రతిభ కనబరిచే ప్రతిభావంతులకు ప్రభుత్వ ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని, విదేశాలకు వెళ్లి చదువుకునే వారి సైతం ప్రభుత్వమే ఫీజులు చెల్లిస్తూ ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. పురుషులతో సమానంగా నేడు మహిళలు కూడా రాజకీయ పారిశ్రామిక క్రీడా రంగాలలో తమ ప్రతిభను కనబరుస్తూ తమలక్ష్యాలను సాధించుకోగలుగుతున్నారని ఆయన చెప్పారు. సిబ్బంది విద్యాలయంలోని బాలికల ఆరోగ్యం పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండి పర్యవేక్షించాలని, బాలికల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోటగిరి సేవాసంస్థ ద్వారా 10, ఇంటర్ బాలికలకు ప్యాడ్లు పెన్నులు కోటగిరి నాగేశ్వరావు అందజేశారు ఎంఈఓ రాజశేఖర్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జి.సి.డి.ఓ. కే.శాంతి ఏ.ఎల్.ఎస్.సుధాకర్ తహశీల్దార్ సిహెచ్. వెంకటేశ్వరరావు ప్రిన్సిపాల్ షేక్. మీర్‌ఉన్నిసా ఏ కొండూరు జెడ్పీ పాఠశాల హెచ్ఎం నాగవేణి పేరెంట్స్ కమిటీ చైర్మన్ దండుగల నాగమణి, విద్యార్థులు పాల్గొన్నారు

కూచిపూడి గడ్డపై అందెల రవళుల సవ్వడి

ప్రజాశక్తి-మొవ్వ

శ్రీ గంగా బాలా త్రిపుర సుందరి సమేత శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో కల్యాణోత్సవాల సందర్భంగా దేవాలయ పాలకమండలి సభ్యులు కళా రత్న డాక్టర్ వేదాంతం రాధేశ్యామ్ పర్యవేక్షణలో నాట్య ఉత్సవాలు కొనసాగుతున్నాయి. మూడో రోజైన శనివారం కళాకారులు ప్రదర్శించిన పలు నాట్యాంశాలు రసజ్ఞులైన ప్రేక్షకులను ఆహ్లాద పర్చాయి. తొలిగా విశ్రాంత అధ్యాపకులు భాగవతుల కుటుంబరావుచే 'వివేకానంద పాత్రలో భారతదేశ ఔన్నత్యం–కూచిపూడి నాట్యం' అంశంపై సమన్వయాత్మక ప్రసంగం చేశారు. నాట్యాచార్య పసుమర్తి వెంకటరమణ (వైజాగ్) శిష్యురాండ్రు సాహితీ, బిందు, రవళిల స్టూడెంట్స్ సుజన, ఆనంద్, సాయి రమ్య, దళపతి, రవళి, కీర్తి, మేఘన, శ్రీ నిఖిత, జ్యోతిక, జయని, రమ్య వాసుదేవ, శ్రీలక్ష్మి, స్నేహ, ద్రాక్షాయని, స్వాతి లు గణేష్కోత్వం, జతి స్వరం, అన్నమయ్య కీర్తన, మహాగణపతి భజే, జగదానందకారక... అంశాలను ప్రదర్శించారు. తాళ్లపాక సందీప్ కుమార్ (వైజాగ్) శిష్యులు అక్షయ తరంగణి, రాధా నివేదిత, మౌనిష రుక్మిణి కళ్యాణం లోని రుక్మిణి ప్రవేశదరువు, వెడలేరే వయ్యారులు వెడలేరే వయ్యారులు, బ్రహ్మాంజలి అంశాలను ప్రదర్శించారు. శ్రీ కళారాధన సంగీత నాట్య కళాశాల వ్యవస్థాపకురాలు శైలజ స్టూడెంట్స్ నివేశిత, నిహారిక, మౌనిష, హేమశ్రీ, హేమరేష్మశ్రీ, జస్మితలు రామాయణ శబ్దం, బాల గోపాలతరంగం అంశాలను సంచార భావాలతో ప్రదర్శించారు. కూచిపూడి కళాక్షేత్రం ఇండియా, యుఎస్ఏ సంయుక్త సౌజన్యంలో డాక్టర్ కృష్ణ భాగవతల, హర్షిత, సౌమ్యలు ప్రదర్శించిన అంశాలు ఆకట్టుకున్నాయి. ఐలూరు సోమేశ్వర్ ప్రసాద్ (హైదరాబాద్) విద్యార్థులు బాల, శర్వాణి, శ్రీ వైష్ణవిలు గంగావతరణం, నవదుర్గ చాలీసా, శ్రీ రామాయణంలోని సుందరకాండ అంశాలను నైనానందకరంగా ప్రదర్శించారు. కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీత, నాట్య లెజెండ్ పసుమర్తి రత్తయ్య శర్మ విద్యార్థిని బిస్మిల్లా ఖాన్ యువ పురస్కార్ గ్రహీత లక్ష్మి (కేరళ) బృందం ప్రదర్శించిన 'ఉషా పరిణయం' యక్షగానం అలనాటి కళాకారుల ప్రదర్శనను తలపింపజేసింది. బాణాసురునిగా మీనాక్షి ఐశ్వర్య, ఉషగా సౌపర్ణిక, అనిరుద్ధునిగా కావ్య హరీష్, శివునిగా విద్య, పార్వతిగా ఐశ్వర్యరామనాథ్, కుంభాండ్ మంత్రిగా శ్రీ రేఖ, చిత్రరేఖగా కార్తీక మాధవి, దవ్వాలకునిగా దేవకి వీరు తమ పరిధి మేరకు నటించారు. తొలుత రంగ పూజ, ప్రార్థన కార్యక్రమాలతో ఈ అంశాన్ని ప్రారంభించారు. ఈ యక్షగానానికి గాత్రంపై మురళి సంగీత్, మృదంగంపై శ్రీ రాగ్, వయోలిన్‌పై ఆదర్శ్ సహకరించారు. కళాకారులను శ్రీ గంగా బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి సభ్యులు, పలువురు నాట్యా చార్యులు సత్కరించారు.మొవ్వ జూనియర్ సివిల్ జడ్జి పి.రాజన్ ఉదయ్ ప్రకాష్ జ్యోతి ప్రజ్వలన చేసి మూడోరోజు కూచిపూడి నాట్యోత్సవాలను ప్రారంభించారు. నిర్వాహకులు కళారత్న వేదాంతం రాధేశ్యామ్, దేవాలయ కమిటీ ఛైర్మన్ కావూరి భానుమూర్తి,జోశ్యుల మోహనరావు,బాలా త్రిపురసుందరి గ్రంథాలయ పాలకులు వై.వి.ఫణికుమార్ తదితరులు ఆయనకు సహకరించారు. నాట్య ప్రదర్శనలు తిలకించి నృత్యకారులను అభినందించారు.



ఉత్సవాలను ప్రారంభిస్తున్న పి.రాజన్ ఉదయ్‌ప్రకాష్



నృత్యం చేస్తున్న కళాకారిణులు

సకాలంలో జీతాలివ్వాలి

ప్రజాశక్తి-పెదపారుపూడి

ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఎలాంటి పెండింగ్ లేకుండా ప్రతినెలా మొదటి తేదీకల్లా జీతాలు చెల్లించాలని రాష్ట్రప్రభుత్వాన్ని ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు పి.రాము, కార్యదర్శి వరప్రసాద్ డిమాండ్‌చేశారు. ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పామర్రు–పెదపారుపూడి తాలూకా యూనిట్ ఆధ్వర్యంలో 'ఉద్యోగులు– వేతనాలు–చట్టబద్ధత మార్గదర్శకాలు' అనే అంశంపై ఉద్యోగ సంఘాల నాయకులతో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం చర్చావేదిక జరిగింది. ఈ సందర్భంగా రాము, వరప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం జీతాలను ఒకటో తేదీని ఇచ్చే విధంగా చూడాలని కోరారు. సరెండర్ లీవ్‌లు, రావాల్సిన బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండచేశారు. అద్యక్షులు కె.ఏసు బాబు, ఎం.నాగిరెడ్డి, సహాయ అద్యక్షులు వి.సాయి ప్రసాద్, కార్యదర్శి జి.శివనాగమణి, ట్రజరర్ సిహెచ్ అజయ్ కుమార్, ఉపాధ్యక్షులు బి.చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు బి.రంగనాథబాబు, కెవిఎస్ శంకరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.సాయిబాబు, జాయింట్ సెక్రటరీలు జి.శ్రీనివాసరావు, డి. సుధాకరరావు, డి. బిందుప్రియ, జె.తిరుపతిరెడ్డి, సిహెచ్. వీరాజు, వి.సుందర లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

స్కానింగ్ కేంద్ర్రాల నమోదు తప్పనిసరి : డిఎంహెచ్‌ఒ

కలెక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో ప్రతి స్కానింగ్ కేంద్ర నిర్వాహకులు తప్పనిసరిగా పిసిపిఎన్డిటి చట్టం పరిధిలో నమోదు చేసుకోవాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.గీతాబాయి స్పష్టం చేశారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి శనివారం మచిలీపట్నం నగరంలోని రెండు స్కానింగ్ కేంద్రాలైన చందన డయాగ్నస్టిక్ సెంటరు, లక్ష్మి ఉమెన్స్ హాస్పిటల్ లోని స్కానింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ప్రతి స్కానింగ్ కేంద్ర నిర్వాహకులు తప్పనిసరిగా పిసిపిఎన్డిటి చట్టం అమలు చేయాలని ఆదేశించారు. ప్రతి ఐదేళ్లకు ఒకసారి రెన్యువల్ చేసుకోవాల్సిందిగా ఆదేశించారు. లింగ నిర్ధారణ పరీక్షలకు సంబంధించి చట్టాన్ని అధిగమించిన వారికి, ప్రోత్సహించిన వారికి కూడా మొదటి తప్పుకు మూడేళ్ల జైలు శిక్షణ, రూ.50వేల జరిమానా విధిస్తారన్నారు. ఇదే తప్పు పునరావత్తమైతే ఐదేళ్లజైలు, రూ.లక్ష జరిమానా విధిస్తారన్నారు.

సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత : ఎంపిపి

కోడూరు : పేదల సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని కోడూరు మండల పరిషత్ అధ్యక్షురాలు కొండవీటి వెంకట కుమారి అన్నారు. ఆమె అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయం వద్ద శనివారం కోడూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ఎంపిపి వివరించారు. ఈ సమావేసానికి పలు శాఖల అధికారులు గైర్హాజరయ్యారు. జెడ్పీటీసీ సభ్యులు యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో నాగ రేవతి, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

డ్రెయినేజీ పనుల పరిశీలన

గన్నవరం : గన్నవరం మార్కెట్ సెంటర్ 7వ వార్డులో డ్రైనేజీ పూడికతీత పనులను గన్నవరం గ్రామ సర్పంచ్ నిడమర్తి సౌజన్య నాగేశ్వరరావులు పరిశీలించారు. శనివారం సర్పంచ్ సౌజన్య దగ్గరుండి గాజుల బజార్, మార్కెట్ సెంటర్ లలో డ్రైనేజీ పూడిక తీయించారు. అంతేకాకుండా 7వ వార్డులో ఉన్న డ్రైనేజీలతో పాటు రోడ్లపై ఉన్న చెత్తను సైతం శుభ్రం చేయించారు. రోజుకొక ఏరియాలో ప్రతి రోజూ పారిశుధ్యం పై దృష్టి పెడతామని సర్పంచ్ సౌజన్య తెలిపారు.

మట్టి ఖర్చులకు ఆర్థిక సాయం

మోపిదేవి : మోపిదేవి పిఎసిఎస్‌లో సభ్యత్వం ఉన్న మృతుని మట్టి ఖర్చుల నిమిత్తం నగదు సాయం అందజేశారు. మోపిదేవికి చెందిన మోపిదేవి వెంకట్రావు ఫిబ్రవరి 28వ తేదీన మరణించారు. దీంతో శనివారం మృతుని కుమారునికి మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10 వేల నగదును సొసైటీ చైర్‌పర్సన్ రావి రాంప్రసాద్ అందజేశారు. సొసైటీ కార్యదర్శి మోపిదేవి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. త్రిసభ్య కమిటీ సభ్యులు దేవనబోయిన ప్రభుదాసు, కొమ్ము బాలకోటయ్య, సొసైటీ సిబ్బంది మోపిదేవి వెంకటేశ్వరరావు, ఉప్పాల రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

8న ఎంఎంసి చైర్మన్‌గా వల్లభనేని ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-ఉయ్యూరు

ఉయ్యూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బుధవారం తాను ప్రమాణ స్వీకారం చేయబోతున్నానని వల్లభనేని వెంకటేశ్వరరావు తెలిపారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మార్కెట్ కమిటీ ద్వారా ప్రభుత్వం రైతులకు అనేక పథకాలు అమలుచేస్తోందన్నారు. దళారుల చేతిలో రైతులు మోసపోకూడదన్న లక్ష్యంతో ప్రభుత్వం ఆర్బీకేల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తోందన్నారు. పెనమలూరు ఎమ్మెలే కేపీ సారథి అధ్యక్షతన జరిగే ప్రమాణస్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా రాష్ట్రగృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, అతిథులుగా ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యేలు పేర్ని నాని, కైలే అనిల్ కుమార్, ఎంపీ ఆయోధ్యరామిరెడ్డి తదితరులు హాజరు కానున్నట్టు తెలిపారు. బుధవారం సాయంత్రం 4 గంటలకు దావులూరు టోల్ గేట్ వద్ద నుంచి మార్కెట్ కమిటీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు తెలిపారు.



ఉత్తమ లైన్‌మెన్లకు సత్కారం

ప్రజాశక్తి-ఉయ్యూరు

విధి నిర్వహణలో వినియోగదారుల మన్ననలు పొంది సంస్థకు మంచి పేరు ప్రఖ్యాతులు తేవడమే కాక మంచి ఉద్యోగిగా రాణించాలని ఏపీసీపీడీసీఎల్ ఉయ్యూరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సీహెచ్ రాంబొట్లు సూచించారు. లైన్‌మెన్ దివస్ పురస్కరించుకుని డివిజన్ పరిధిలో ఉయ్యూరు, చల్లపల్లి, అవనిగడ్డ సబ్ డివిజన్ పరిధిలో విద్యుత్ లైన్‌మెన్లు, ఉద్యోగులతో స్థానిక సబ్‌స్టేషన్ ఆవరణలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ లైన్‌మెన్‌గా ఎంపికైన ఘంటసాల సెక్షన్ లైన్‌మెన్ కేడీఎస్ రాజు, ఉత్తమ అసిస్టెంట్ లైన్మెన్‌గా తోట్లవల్లూరు సెక్షన్ కె.రవిబాబు, ఉత్తమ జూనియర్ లైన్మెన్ గ్రేడ్–2గా నాగాయలంక సెక్షన్ కె.కిషోర్ ను దుశ్శాలువాలతో సత్కరించారు. డిప్యూటీ ఎగ్జిగ్యూటివ్ ఇంజనీర్లు ఎంవీవీ రామకృష్ణ, ఎన్.సుబ్రమణ్యేశ్వరరావు, ఏఈలు పాల్గొని సన్మాన గ్రహీతలకు అభినందనలు తెలిపారు.



మచిలీపట్నం రూరల్ : కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మచిలీపట్నం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.భాస్కరరావు అధ్యక్షతన లైన్ మెన్ దివస్‌ను స్థానిక పోర్ట్ రోడ్డులోని అవతార్ మెహర్ బాబా ఆడిటోరియంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని) హాజరై మాట్లాడారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి మెరిటోరియస్ అవార్డులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్‌లోని ఏడీలు, ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.



రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

ప్రజాశక్తి- గుడివాడ

అత్యవసర పరిస్థితిలో రక్తదానం చేసి ప్రాణాలు కాపాడిన గుడివాడ పట్టణ జనసైనికులను జనసేన నాయకుడు మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) అభినందించారు. శనివారం ధనియాలపేటకు చెందిన మౌనికకు రక్తం అవసరం కావడంతో జనసేన నాయకుడు పందిళ్ల రామకృష్ణ రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో వంశీ, అయ్యప్ప, జనసైనికులు పాల్గొన్నారు.

రక్తదాత విజయ్ కుమార్‌కు అభినందనలు

చల్లపల్లి : ప్రముఖ రక్తదాత, బ్లడ్ డొనేట్ మోటివేటర్ కస్తూరి విజయ్ కుమార్ 65వ సారి రక్తదానం చేశారు. మచిలీపట్టణానికి చెందిన షేక్ ఆయేషా మూడో కాన్పుకు సిజేరియన్ మేజర్ ఆపరేషన్ కోసం రక్తం అవసరం కావటంతో కుటుంబ సభ్యులు రెడ్ క్రాస్ చల్లపల్లి శాఖను సంప్రదించారు. చల్లపల్లికి చెందిన కస్తూరి విజయ్ కుమార్‌ను సంప్రదించగా ఆయన వెంటనే స్పందించి శనివారం మచిలీపట్టణం రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకుకు వెళ్లి రక్తదానం చేశారు. తద్వారా అయేషా కుటుంబ సభ్యులకు బ్లడ్ యూనిట్ అందచేశారు.

నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలి : ఎంఎల్‌సి లక్ష్మణరావు

• ముగిసిన సేఫ్-ఎఎల్‌సి సైన్స్ ఫెయిర్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంలో నూతన ఆవిష్కరణలకు నాంది పలికేలా విద్యార్థులలో ఆలోచన పెరగాలని జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు అన్నారు. స్టేఫ్ - ఆంధ్రా లయోలా కళాశాల సంయుక్తంగా నగరంలోని లయోలా కళాశాలలో గత మూడు రోజుల నుండి జరుగుతున్న సైన్స్ ఫెయిర్ ముగింపు కార్యక్రమం శనివారం సాయంత్రం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు, శాసన మండలి సభ్యులు కె.యస్.లక్ష్మణరావు హాజరై విజేతలకు బహుమతులను అందచేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ డిల్లీరావు మట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడు తాయన్నారు. సమాజ అభివృద్ధి అనేది ఎదో ఒక ఆలోచన నుంచి ఉద్భవిస్తుందన్నారు. విద్యార్థులు సృజనాత్మకతమైన ఆలోచనల ద్వారా సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలను రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. శాసన మండలి సభ్యులు కెఎస్. లక్ష్మణరావు మాట్లాడుతూ సృజనాత్మకత నైపుణ్యం శాస్త్రీయ దృక్పదంతో విద్యార్థులు ముందుకు వెళ్లాల న్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీ పై ఆసక్తిని పెంచు కునేలా విద్యార్థులను ప్రోత్సహించాల్సిన అవసరం వుందన్నారు. సభకు అధ్యక్షత వహించిన సేఫ్ అధ్యక్షురాలు జి.జ్యోత్స్న మాట్లాడతుఊ 135 విద్యా సంస్థల నుండి 310 ప్రాజెక్టులు వచ్చాయని తెలిపారు. 516 మంది విద్యార్థులు, 189 మంది అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారని



మాట్లాడుతున్న కెఎస్ లక్ష్మణరావు

తెలిపారు.కార్యక్రమంలో స్టేప్ సంస్థ కార్యదర్శి జి. వాణి, లయోలా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ వై.టి.ప్రభు, ఎస్‌అర్‌అర్ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. భాగ్యలక్ష్మి, నలంద కళాశాల ప్రిన్సిపాల్ ఎం అనురాధ, పలు కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐఎఎస్‌లో శిక్షణకు స్టెల్లా, తక్షశిల అకాడమీ భాగస్వామ్యం



ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : బాలికలను ఐఎఎస్‌లో మంచి శిక్షణ అందించేందుకుగాను నగరంలోని తక్షశిల ఐఎఎస్ అకాడమి - మేరిస్ స్టెల్లా కళాశాల మధ్య పరస్పర అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నట్లు తక్షశిల ఐఎఎస్ అకాడమి మేనేజింగ్ డైరెక్టర్ బీఎస్ఎన్ దుర్గాప్రసాద్ తెలిపారు. బెంజిసర్కిల్ వద్ద గల తక్షశిల అకాడమి నందు మేరిస్ స్టెల్లా కళాశాల ప్రిన్సిపాల్ జసింత క్వాడ్రస్, తక్షశిల మేనేజింగ్ డైరెక్టర్ దుర్గాప్రసాద్‌లు శనివారం ఎంఓయూపై సంతకాలు చేశారు. ఈసందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ మేరిస్ స్టెల్లా కళాశాలతో ఎంఓయూ చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. బాలికలకు అపారమైన సామర్థ్యం, ప్రతిభ ఉందని విశ్వసిస్తున్నామని తెలిపారు. మేరిస్ స్టెల్లా కళాశాల ప్రిన్సిపాల్ జసింతా క్వాడ్రస్ మాట్లాడుతూ సివిల్ సర్వీస్ పరీక్షలకు అత్యుత్తమ నాణ్యమైన కోచింగ్ అందిస్తున్న తక్షశిల అకాడమి ద్వారా తమ కళాశాల విద్యార్థులకు ఐఎఎస్‌లో శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఇంటిగ్రేటెడ్ ఐఎఎస్ అనేది మూడు సంవత్సరాల అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీ ప్రోగ్రామ్ అన్నారు. సివిల్ సర్వీసెస్ పరీక్ష కోసం సమగ్ర కోచింగ్‌ను అందిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న దృశ్యం

బాలోత్సవం కరపత్రాల ఆవిష్కరణ

ప్రజాశక్తి -తిరువూరు : ఈనెల18న తిరువూరు శ్రీవాహిని ఇంజినీరింగ్ కళాశాలలో పెద్దఎత్తున ని యోజకవర్గ స్థాయిలో బాలోత్సవం కమిటీ నిర్వహించనున్న బాలోత్సవం కరపత్రాలను శనివారం ఇంజినీరింగ్ కాలేజీలో ఛైర్మెన్ పసుమర్తి వెంకటేశ్వ రరావు సమక్షంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ తిరువూరులో పిల్లలకు బాలోత్స వం పండుగ నిర్వహించటం అభినంద నీయమన్నారు. పిల్లల్లో దాగివున్న సజనాత్మకతను బయటకు తీసేందు కు బాలోత్సవం ఎంతో దోహదపడు తుందన్నారు. ప్రస్తు తకాలంలో పిల్లలు స్మార్ట్ ఫోన్లతో బిజీగా గడుపుతూ తమ లోని దాగివున్న ఆట పాటలను మరు గున పడేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాలోత్సవం కమిటీ సభ్యులు దీనిని పసిగట్టి పిల్లలకు బాలోత్సవం నిర్వహించి వారిలోని కళానైపుణ్యాన్ని బయటకు తీసేందుకు ముందుకురావ టం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రంగా నాగేంద్రబాబు, కార్యదర్శి వూటుకూ రు సుబ్రమణ్యం, ఎట ముత్యాల కిశోర్, డై రెక్టర్ గోపాలకష్ణమూర్తి, బాలోత్స వం కమి టీ సభ్యులు కడిమి పాపారా వు, ఎం.నా గేంద్ర ప్రసాద్, కె.వి.రత్నం, పాకాల రామక ష్ణ, బి.వెంకటేశ్వరరా వు, ఎ.రవి, గుర్రం అప్పారావు, రాజశే ఖరరెడ్డి, నంద్యాల ఆంజనేయులు తది తరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన సదస్సు

ప్రజాశక్తి-మైలవరం : లక్కిరెడ్డి హనీమిరెడ్డి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎలక్ట్రానిక్స్ మేషీన్స్ శనివారం అవగాహన సదస్సు స్థానిక ఎల్‌బిఆర్‌సిఇలో కళాశాలలో జరిగింది. సమగ్ర శిక్ష -ప్రీ ఒకేషనల్ కోర్స్ నిమిత్తం 6 నుంచి 8వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం 5000 వేలు రూపాయలు మంజూరు చేసింది. ఈ సందర్భంగా 6,7,8 తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఎలక్ట్రానిక్స్ అండ్ హార్డ్వేర్,ఎలక్ట్రికల్ మేషీన్స్ అనే కోర్సులు సంబంధించి ఫీల్డ్ విజిట్ నిర్వహించారు. ఎలక్ట్రానిక్స్ మేషీన్స్ నేర్చుకోవడం వల్ల టెక్నాలజీ ఏవిధంగా అభివద్ధి చెందుతుందో వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ అప్పారావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ బి. శివహరి ప్రసాద్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

తిరుపతమ్మ హుండీ ఆదాయం రూ.1.12 లక్షలు

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి భక్తులు సమర్పించిన హుండీల కానుకలు ద్వారా 1,12,92,200 రూపాయల ఆదాయం వచ్చిందని ఆలయ కార్యనిర్వహణాధికారి లీలా కుమార్ తెలిపారు. ఆలయంలోని హుండీల లెక్కింపు కార్యక్రమం శనివారం నిర్వహించారు. సాధారణ హుండీల ద్వారా 1,03,70, 560 రూపాయలు, అన్నదానం హుండీ ద్వారా 9,21,640 రూపాయలు మొత్తం వెరసి 1,12,92,200 రూపాయల నగదు, అలాగే 248 విదేశీ డాలర్స్, 0.87 మిల్లీ గ్రాముల బంగారం, 0.900 మిల్లీ గ్రాముల మిశ్రమ వెండి వచ్చిందని అన్నారు. ఈ మొత్తం ఆదాయం కేవలం 95 రోజుల వ్యవధిలోనే అమ్మవారికి సమకూరిందని తెలి పారు. ఆలయ చైర్మన్ చెన్న కేశవరావు, నందిగామ గ్రూప్ ఆలయాల ఇన్‌స్పెక్టర్ అనూరాధ సిబ్బంది పాల్గొన్నారు.





నేటి నుండి వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి - గంపలగూడెం : జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన నెమలి శ్రీ వేణుగోపాల స్వామి వారి బ్రహ్మోత్సవాలు నేటి నుండి ప్రారంభం కానున్నాయి. పదో తేదీ వరకు జరుగునున్న ఈ బ్రహ్మోత్సవాలకు అధికారులు పూర్తిస్థాయిలో అన్నిఏర్పాటు చేశారు. భక్తుల సౌకర్యార్థం స్నానాలు ఏర్పాటు, వైద్యం, విద్యుత్ అలంకరణ, ఉచిత అన్నదానం, మంచినీరు, తదితర అన్ని అవసరమైన చర్యలు చేపట్టారు. ప్రత్యేకించి ఏడో తేదీ రాత్రి 10 గంటలకు జరగనున్న స్వామి వారి కల్యాణానికి ఆంధ్ర - తెలంగాణ జిల్లాల నుండి లక్షల స్థాయిలో భక్తులు వస్తుంటారు. అందునిమిత్తం పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తుల సౌకర్యార్థం తిరువూరు - మధి ఆర్టీసీ డిపోల నుండి నిరంతర బస్ సర్వీసులను ఏర్పాటు చేసినట్లు ఆలయ సహాయ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాద్ తెలిపారు. వారం రోజులపాటు జరగనున్న బ్రహ్మోత్సవాలలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాటు చేసినట్లు, స్వామి వారి కళ్యాణానికి ప్రత్యేక ఏర్పాటు చేసినట్లు ఆలయ చైర్మన్ కావూరి శశిరేఖ వివరించారు.

ఉపాధి హామీలో షరతులను రద్దు చేయాలి


ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న రావూరు రామారావు

ప్రజాశక్తి-మైలవరం : ఉపాధి హామీ పట్టానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పెట్టిన షరతులను రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రావురి.రామారావు డిమాండ్ చేశారు. మండలంలోని మంగాపురం గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ విధించిన షరతులు వల్ల కూలీలు కడుపు కొట్టే విధంగా ఉందన్నారు. ఉపాధి పనులు చేసే వారికి సకాలంలో డబ్బులు అందక పస్తులు ఉండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి అన్నారు. ఉపాధి పనుల లో జరుగుతున్న అవకతవకల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస సౌకర్యాలు లేక కూలీలు మండుటెండల్లో ఉండాల్సి వస్తుందని . ఉపాధి కూలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

మహిళా సాంస్కృతిక సమ్మేళనం




మాట్లాడుతున్న స్వరూపరాణి, మురళీకృష్ణ తదితరులు

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె) ఆధ్వర్యంలో శనివారం విజయవాడలోని బాలోత్సవ్ భవన్‌లో మహిళా సాంస్కృతిక సమ్మేళనం జరిగింది. ఎంబివికె బాధ్యులు కె.స్వరూపరాణి అధ్యక్షతన ఈ కార్యక్రమంలో ఆకాశవాణి మాజీ డైరెక్టర్ మంజులూరి కృష్ణకుమారి తదితరులు పాల్గొని మాట్లాడారు. వివిధ రూపాల్లో మహిళలపై జరుగు తున్న వివక్ష, హత్యలు చిత్రాలతో ప్రదర్శించిన ఆర్ట్ గ్యాలరీ ఆలోచింప చేసింది.


ఆర్ట్ గ్యాలరీ పరిశీలనలో మహిళలు




పోటీల్లో చిన్నారులు







బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-కృష్ణా(కలెక్టరేట్)

బాలల హక్కుల పరిరక్షణ ఒకరితో సాధ్య పడదని, ఇది అందరి బాధ్యతగా గుర్తిస్తేనే సాధ్యమవుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణా సారిక సూచించారు. 'నల్సా' (మాదకద్రవ్య బాధితులకు న్యాయ సేవలు, మాదకద్రవ్యాల ముప్పు నిర్మూలన) పథకం, నల్సా (పిల్లలు వారి రక్షణ కోసం స్నేహపూర్వక న్యాయ సేవలు) పథకం, ఎపి న్యాయసేవాధికార సేవాసంస్థ, కృష్ణాజిల్లా పరిపాలనా యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు, జాతీయ న్యాయసేవాధికార సేవా సంస్థ, రాష్ట్ర న్యాయసేవాధికార సేవా సంస్థల ఆదేశాల మేరకు నూతన తరహా న్యాయ సేవల శిభిరం మచిలీపట్నంలోని జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాలులో శనివారం జరిగింది. వందేమాతరం ప్రార్ధన గీతం తర్వాత వేదికపై ఉన్న అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి లీగల్ సర్వీసెస్ క్యాంపు మాడ్యుల్‌ను లాంఛనంగా ప్రారంభించారు. జిల్లా న్యాయసేవాధికార సేవా సంస్థ కార్యదర్శి కె.వి.రామకృష్ణయ్య న్యాయసేవాధికార సేవా సంస్థ సేవలను సంక్షిప్తంగా వివరించారు. తొలుత స్థానిక మున్సిపల్ హైస్కూల్ విద్యార్థిని అద్దంకి శర్వణి కూచిపూడి నృత్యంతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది.



ల్యాప్‌టాప్‌ను అందజేస్తున్న అరుణసారిక, డిఆరఒ, జడ్జిలు

ఎంపీ యుపి పాఠశాల ఎస్.ఎన్ గొల్లపాలెం బాల బాలికలు 'మంచి స్పర్శ..చెడు స్పర్శ' అనే అంశంపై స్కిట్ ప్రదర్శించి ప్రేక్షకుల మన్ననలు పొందారు. స్థానిక జవహర్ పబ్లిక్ స్కూల్ బాలికలు 'మగువా..మగువా.. లోకానికి తెలుసా నీ విలువ.. నీ సహనానికి సరిహద్దులు కలవా' అనే పాటకు అనుబంధం చేసిన నృత్యం ప్రేక్షకులను విశేషంగా ఆకర్షించింది. అనంతరం ఆకర్ష ఫౌండేషన్ నిర్వహణలో మాదకద్రవ్యాల వినియోగంలో తలెత్తిన విషమ పరిస్థితులను వివరిస్తూ 'నీవు మారాలి...నీలో మార్పు రావాలి' అనే సంక్షిప్త నాటకం ఎంతో రక్తి కట్టించింది. వ్యసనాల భారిన పడిన పుత్రుడు. తన బిడ్డను మార్చుకోవాలని తపన పడే తండ్రి ఈ రెండు పాత్రలను పోషించిన అజయ్, నాగరాజు తమ విశేష నటనతో అద్భుతంగా జీవించారు. ప్రేక్షకుల కంట కన్నీరు రప్పించి పెద్దపెట్టున కరతాళ ధ్వనులను మోగింపచేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బాల బాలికల హక్కులు, జువైనల్ ఆక్ట్, ఫోక్సో చట్టం, బాల బాలికలకు న్యాయ సహాయం గూర్చి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి దేవి శ్రీ సాయి వాణి వివరించారు. తర్వాత మొబైల్ కోర్టు న్యాయమూర్తి ఎం.వెంకట భవాని కొన్ని ముఖ్యమైన చట్టాలను వివరించారు. అనంతరం మొదటి అదనపు జడ్జి చిన్నంశెట్టి రాజు మాట్లాడుతూ మత్తులో తూలుతున్న యువతను దాని నుంచి బయటకు తీసుకురావటానికి అందరూ కృషిచేయాలన్నారు. దిశా డి.ఎస్.పి రాజీవ్ కుమార్ జిల్లాలో యాంటీ ర్యాగింగ్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ నివారణ గురించి వివరించారు. జిల్లా విద్యాశాఖాధికారిణి తాహెరా సుల్తానా, రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, చీఫ్ డిఫెన్స్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్, మచిలీపట్నం బార్ అసోసియేషన్ కార్యదర్శి చీలి మునలయ్యలు యువతలో పెరుగుతున్న మాదకద్రవ్యాలు వినిమయం, నివారణ చర్యలు, చట్టపరమైన శిక్షలు తదితర అంశాలపై ప్రసంగించారు. వికలాంగుల సంక్షేమ శాఖ రాంకుమార్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డిఎల్ఎఫ్ చైర్ పర్సన్ చేతుల మీదుగా పి.నాగరాజు, కె.ప్రభుకిరణ్ ల్యాప్ టాప్‌లు అందించారు. చల్లా నాగ తేజ, కె.సుకన్యకు టచ్ మొబైల్ ఇవ్వగా, బి.పార్వతమ్మకు వినికిడి సాధనం అందచేశారు

ఆకట్టుకున్న స్టాళ్లు

లీగల్ సర్వీసెస్ క్యాంపు మాడ్యుల్‌లో భాగంగా ప్రభుత్వ స్టాళ్లను ఆయా శాఖల అధికారులు ఏర్పాటు చేశారు. న్యాయ సేవాధికార సంస్థ ఉచిత న్యాయ సేవలను వివరిస్తూ ఒక స్టాల్, స్త్రీశిశు సంక్షేమ శాఖ , ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖలు, వికలాంగ సంక్షేమ శాఖ , రెవెన్యూ, , డి ఎం హెచ్ ఓ హెల్త్ క్యాంపు, క్రైమ్, దిశా సాస్ అవగాహన , డి ఆర్ డి ఏ స్టాల్ , సమగ్ర శిక్ష అభియాన్, చేనేత కలంకారీ తదితర స్టాళ్లను అధికారులు ఏర్పాటు చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలు, పథకాలు, కార్యక్రమాల గురించి వివరించారు. స్టాళ్లను జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణా సారికా, మొదటి అదనపు న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు, పదవ అడిషనల్ జడ్జ నరసింహామూర్తి, సందర్శించి ప్రజలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు.



మాట్లాడుతున్న అరుణసారిక

పదిలో మంచి మార్కులు సాధించండి

డిఇఒ తాహెరా సుల్తానా

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ఈ ఏడాది పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని కృష్ణాజిల్లా విద్యాశాఖ అధికారి తాహెరా సుల్తానా ఆకాంక్షించారు. ఎస్ఎఫ్ఐ, యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పదో తరగతి నమూనా ప్రశ్నా పత్రాన్ని శనివారం తన ఛాంబర్‌లో ఆమె విడుదల చేశారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ పదోతరగతి విద్యార్థులు ఒక లక్ష్యాన్ని పెట్టుకొని ముందుకు వెళ్లాలన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు తాము అనుకున్న లక్ష్యాన్ని పూర్తి చేయాలంటే చదువే కీలకమన్నారు. ఎస్ఎఫ్ఐ సమస్యలపై పోరాటమే కాకుండా విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఎస్ఎఫ్ఐ కృష్ణా జిల్లా నాయకులు వి.కీర్తి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కూడా యుటీఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు మోడల్ పరీక్ష నిర్వహించి రానున్న పబ్లిక్ ఎగ్జామ్‌లో మంచి మార్కులు సాధించే దాని కోసం ఈ పరీక్ష చాలా ఉపయోగపడుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఈ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మచిలీపట్నం పట్టణ కమిటీ నాయకులు అక్షయ్ పాల్గొన్నారు.



మోడల్ పేపర్లను ఆవిష్కరిస్తున్న డిఇఒ తాహెరా సుల్తానా

బచ్చుల అర్జునుడుకు ఘన నివాళి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

బచ్చుల అర్జునుడు లేని లోటు తెలుగుదేశం పార్టీకి తీరని లోటని మండల పార్టీ అధ్యక్షులు కొసరాజు బాపయ్య చౌదరి అన్నారు. మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద శనివారం బచ్చుల అర్జునుడు కు మండల టీడీపీ ఆధ్వర్యంలో బచ్చుల అర్జుని చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు పెద్దిబోయిన లక్ష్మి నరసింహ రాజు, గౌరిపర్తి రామారావు, బొర్రా నాగేశ్వరావు, కాగిత నరేంద్ర, పంది సుబ్రహ్మణ్యం, పామర్తి కన్నె భాస్కరావు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బచ్చుల అర్జునుడు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

బండ్రెడ్డి రామకృష్ణ అరెస్టు దారుణం

ప్రజాశక్తి-కోడూరు

ఇప్పటం గ్రామంలో బాధిత కుటుంబాలకు అండగా నిలిచేందుకు వెళ్లిన జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణను పోలీసులు అరెస్టు చేయడాన్ని కోడూరు మండల జనసేన నేతలు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర మత్స్య వికాస విభాగ కార్యదర్శి లంకె యుగంధర్ మాట్లాడుతూ ఇప్పటం గ్రామంలో అక్రమంగా ఇళ్లు కూల్చివేయడం మళ్లీ మొదలు పెట్టారన్నారు. జనసేన పార్టీ పదో ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మచిలీపట్నంలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు భూములు ఇచ్చిన రైతులను భయ పెట్టే విధంగా మళ్లీ ఇప్పటం గ్రామంలో ఇళ్లను కూల్చివేయటం దుర్మార్గపు చర్యగా పేర్కొన్నారు. బండ్రెడ్డి రామకృష్ణ, జనసేన పార్టీ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు ఉల్లి శేషగిరి, బడే వెంకటేశ్వరావు, దామెర్ల నారాయణరావు, నాగం రఘు, జరుగు నారాయణ పాల్గొన్నారు



మాట్లాడుతున్న జనసేన నాయకులు

నేడు గాంధీ వనం పున: ప్రారంభం

ప్రజాశక్తి-చల్లపల్లి

స్వచ్ఛ చల్లపల్లి కన్వీనర్ డాక్టర్ డీఆర్కే ప్రసాద్, సుందర చల్లపల్లి కన్వీనర్ డాక్టర్ తరిగోపుల పద్మావతి ఆర్థిక సహకారంతో చల్లపల్లి గ్రామ సచివాలయం-1 ప్రాంగణంలో రూ.12 లక్షలతో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించారు. గ్రామంలోని జెడ్పీ హైస్కూల్ ఎదుట ఉన్న మహాత్మా గాంధీ స్మృతివనాన్ని డీఆర్కే దంపతులు రూ.6 లక్షలతో అభివృద్ధి చేశారు. గాంధీ విగ్రహం చుట్టూ గ్రానైటుతో ఆకర్షణీయంగా మార్చారు. డ్రైనేజీపై తూములతో కల్వర్టు నిర్మించి, ప్రాంగణం మొత్తం పేవర్ టైల్స్ ప్లాట్‌ఫారం నిర్మించారు. లాన్, గార్డెన్ పూర్తిస్థాయిలో పునరుద్ధరించారు. ఈ రెండిటినీ ఆదివారం ఉదయం 5 గంటలకు ప్రారంభించనున్నారు.



నివాళులర్పిస్తున్న పాటూరు రామయ్య, హరిబాబు, శివనాగేంద్రం తదితరులు

ఆదర్శ కమ్యూనిస్టు మర్రెడ్డి శ్రీరాములు: పాటూరు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు

ఆదర్శ కమ్యూనిస్టుగా, నిస్వార్థ సేవకుడిగా పేరు గడించిన మర్రెడ్డి శ్రీరాములు బాటలో నేటితరం పయనించాలని నిడుమోలు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పాటూరు రామయ్య అన్నారు. గురువారం యాకమూరు గ్రామంలో మర్రెడ్డి శ్రీరాములు మూడో వర్ధంతి సభ సిపిఎం మండల కార్యదర్శి శీలం ప్రకాశరావు అధ్యక్షతన జరిగింది. పాటూరు రామయ్య మాట్లాడుతూ ఆశాస్త్రీయమైన మూఢనమ్మకాలను ప్రజలపై రుద్దే పాలకులను ఎదిరించి ప్రజలకు సన్మార్గాన్ని చూపిన శ్రీరాములు లేకపోవటం సమాజానికి తీరని నష్టమన్నారు. జీవితాంతం వరకు కమ్యూనిస్టుగా ఉండి జన విజ్ఞాన వేదికలో కొనసాగి మూఢనమ్మకాలను రూపుమాపడానికి కృషి చేసిన గొప్ప ధన్యజీవి శ్రీరాములు అని గుర్తు చేశారు. మర్రెడ్డి శ్రీరామరెడ్డి అనే పేరుని సైతం మర్రెడ్డి శ్రీరాములుగా మార్చుకున్న ఆదర్శ కమ్యూనిస్టుగా బ్రతికిన వ్యక్తి శ్రీరాములని గుర్తు చేశారు. సమాజంలో పేదరికం, ఆకలి బాధలు పోవాలంటే సోషలిజం రావాలని నమ్మి ఆ సిద్ధాంతాలతో జీవనం సాగించిన వ్యక్తి శ్రీరాములు అన్నారు. నేటి యువత శ్రీరాములు మాదిరిగా నిస్వార్థంగా నిజాయితీగా అంతిమ లక్ష్యం వరకు పోరాడాలన్నారు. యాకమూరు గ్రామంలో రామకోటి రెడ్డి, సాతులూరి ఆదాములు, ప్రొద్దుటూరులో ఎం.నాగభూషణ రెడ్డి ఆదర్శ కమ్యూనిస్టులని గుర్తు చేసుకున్నారు. వారు చేసిన పోరాటాలను వివరించారు. శ్రమ శక్తిని దోపిడీ చేసే యాజమాన్యానికి ఎదురొడ్డి కార్మికుల పక్షాన నిలబడిన వ్యక్తి శ్రీరాములు అని గుర్తు చేశారు. ఎపి కౌలు రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి హరిబాబు మాట్లాడుతూ ప్రజలంతా ఐక్యంగా తెగబడి పోరాడితే సోషలిజం వస్తుందన్నారు. అలా కృషి చేసిన వ్యక్తి శ్రీరాములని, జన విజ్ఞాన వేదిక ద్వారా మూఢనమ్మకాలను పాల ద్రోలేందుకు కృషిచేశారన్నారు. ప్రజాశక్తి అభివద్ధిలోనూ అనేక సదస్సులు, సెమినార్లు నిర్వహించి మహిళలకు సైతం కుట్టుమిషన్లు, కంప్యూటర్ల అవగాహన వంటి కార్యక్రమాల్లో సైతం శ్రీరాములు పాల్గొని సమాజాన్ని ముందుకు నడిపించడంలో తన వంతు పాత్ర పోషించారన్నారు. మొదటగా మర్రెడ్డి శ్రీరాములు చిత్రపటానికి చింతకుంట రాజారావు పూలమాలవేసి నివాళులర్పించారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోసూరి శివ నాగేంద్రం, నాయకులు మర్రెడ్డి వెంకటరెడ్డి, రిటైర్డ్ లెక్చరర్ సాంబిరెడ్డి, ఉయ్యూరు, తోట్లవల్లూరు మండలాల్లోని సిపిఎం నాయకులు, కార్యకర్తలు, మర్రిడి శ్రీరాములు అభిమానులు పాల్గొన్నారు.

'స్పందన' సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-గన్నవరం

వికలాంగుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న స్పందన లాంటి సంస్థలు మరిన్ని రావాలని వికలాంగుల హక్కుల సాధన సమితి జాతీయ అధ్యక్షులు, వైసిపి వికలాంగుల శాఖ అధ్యక్షులు బందెల కిరణ్ రాజ్ అన్నారు. గన్నవరం హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్, గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ధనియాల నాగరాజు, శశి ఎడ్యుకేషన్ అకాడమీ డైరెక్టర్ వేమూరి వేణు శనివారంనాడు వి జ య్ ు వా డ్ లో విజయవాడలో కిరణ్‌రాజ్‌ను కలిశారు. ఘనంగా సత్కరించారు. బందెల కిరణ్ రాజ్ మాట్లాడుతూ సంకాబత్తుల వెంకట్ ఆధ్వర్యంలో స్పందన మానసిక వికాస కేంద్రంలో వికలాంగులకు చేస్తున్న సేవలను ప్రశంసించారు. బావిశెట్టి ప్రదీప్, కొమ్ము వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



IN THE COURT OF THE HON□BLE IST ADDL. JUNIOR CIVIL JUDGE, VIJAYAWADA
O.S. 1684/2022

Between :
Gopisetty Maruthi ... Plaintiff
and
Y.Krishna Pradeep, S/o Appa Rao, Hindu, age 46 years, R/o D.No. 21-10/3-31, 1st Lane, Srinagar Colony, Mutyalampadu, Vijayawada-1. .... Defendant

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీ యొక్క హాజరు నిమిత్తం ది. 21-03-2023వ తేదీనకు వాయిదా అయివున్నది. కావున ది.21-03-2023వ తేదీన ఉదయం 10-30 గం.లకు పై తెలిపిన కోర్టునందు మీరు ప్రత్యక్షంగా గానీ, లేదా మీ అడ్వకేటుగారి ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయగలరు. లేనిచో పై నెంబరు దావాలో మీకు వ్యతిరేకంగా తీర్మానించెదరు.
వాయిదాతేది : 21-03-2023

పి.మల్లయ్య,
ఎస్.శ్రీనివాసరావు,
అడ్వకేట్స్,
కృష్ణలంక, విజయవాడ-13.
సెల్ : 9248××××××××

CHANGE OF NAME

I, KATAKAM JAHANAVI (Old Name), Resident of Door No. 16/492-3, Kurmarao Street, ZP Center, Machilipatnam, Krishna District, A.P. My Name has been changed to **KATAKAM JAHNAVI (New Name)** Hereafter my name is known as **KATAKAM JAHNAVI.**

ఇళ్లకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలని ధర్నా

ప్రజాశక్తి - విజయవాడ : మధురానగర్ వివి నరసరాజు రోడ్డులో 40 ఏళ్లుగా నివాసముంటున్న ప్రజలకు ఉచిత రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలని కోరుతూ పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పౌర సంక్షేమ సంఘం అధ్యక్షులు కృష్ణమూర్తి మాట్లాడుతూ గత ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేస్తామని ప్రజల వద్ద నుండి రూ.510 బ్యాంకుల్లో జమ చేసుకుందని, ప్రస్తుత ప్రభుత్వం వాగ్దానం చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో రహమతుల్లా, రణదేవ్, రమా, నాగమణి, లక్ష్మి పాల్గొన్నారు.

మధురానగర్‌లో ధర్నా చేస్తున్న దృశ్యం



COURT NOTICE
IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA
P.O.P.NO 1/2020

Between:
1) Shaik Safia Bi
2) Shaik Hasina .... Petitioners
And
Shaik Jilani and 8 others ..... Respondents
To,
The Respondents Nos.1 to 9
1) Shaik Zilani, S/o Late Shaik Dastagiri Saheb, Muslim, aged about 40 years, odd jobs Syndicate Bank Colony, Flat No. 65-T, Apartment, 1st Floor, K.L.Rao Park Road, Chittinagar, Vijayawada-9 & Vijayawada JCJC
2) Md. Mahaboobi, W/o Md. Habib, Muslim, aged about 60 years, Husband□s Protection, Resident of Mahantipuram, H.No. 8-5/2-6, C/o Rahaman Mutton Shop, Wynchipet, Vijayawada-1 & Vijayawada JCJC
3) Shaik Chan Basha, S/o Ibrahim, Muslim aged about 60 years, R/o Appalaswamy street, H.No. 8-5/2-5, Wynchipet, Vijayawada-1 & Vijayawada JCJC
4) Shaik Pharveen, W/o Rahamthulla, Muslim, aged about 36 yrs, Private Job, Resident of Appalaswamy Street, H.No. 8-5/2-5, Wynchipet, Vijayawada-1 & Vijayawada JCJC
5) Shaik Guljar, S/o Chan Basha, Muslim, aged about 35 years, Business, R/o Appalaswamy Street, H.No. 8-5/2-5, Wynchipet, Vijayawada-1 & Vijayawada JCJC
6) Shaik Roshan Zameer, S/o Chan Basha, Muslim, aged about 32 years, Private Job, R/o Appalaswamy Street, H.No. 8-5/2-5, Wynchipet, Vijayawada-1 & Vijayawada JCJC
7) Shaik Katizabi, W/o Suleman, Muslim, aged about 46 years, Husband□s Protection, Near Cholera Hospital, K.L. Rao Park Road, Chittinagar, Vijayawada-9 & Vijayawada JCJC
8) Shaik Mubeen, W/o Shaik Aleem, Muslim, aged about 48 years, Husband□s Protection, Saibaba Temple Street, Rajarajeswaripet, Vijayawada & Vijayawada JCJC
9) Shaik Zainabi, w/o Rafi, Muslim, aged about 44 years, Husband□s Protection, H.No. 2-8-82, SIH Colony, Vidhyadharapuram, Vijayawada-12 & Vijayawada JCJC

The above Respondents are hereby called upon to attend in the above mentioned court on 03-04-2023 from 10-30 A.M., either in person or through Advocate to answer the claim of the Petitioner.
// By order //
Vijayawada
Dt. 03-03-2023

B.Kotireddy,
B.S. Ratnakar Reddy
Advocates,
O/o Ammana Estates,
Governorpet, Vijayawada-2.
Cell : 94901 48500, Off : 0866-2432799

IN THE COURT OF THE 12TH ADDL. DISTRICT JUDGE : AT VIJAYAWADA
A.S. NO. 49/2020

Between :
Karamsetty Deepthi Vastyala .. Appellant
and
AP Capital Region Development Authority (CRDA) & 3 others .... Respondents
To,
R2) Motha Prathima Priyadarshini,
D/o B.V. Prasanna Kumar
R3) Perikala Prasanthi,
D/o B.V. Prasanna Kumar
R4) Bollapalli Sandeep,
S/o B.V. Prasanna Kumar
D.No. 40-9/4-2/1, Plot No,. 103A, Municipal Employees Colony, Opp. Pinnamaneni Policlinic, Patamata, Vijayawada.

పై నెంబరు అప్పీల్‌లో 2,3,4వ రెస్పాండెంట్ అయిన Motha Prathima Priyadarshini, Perikala Prasanthi, Bollapalli Sandeep నోటీసులను కోర్టువారి ద్వారా సబ్‌స్టిట్యూట్ సర్వీసు బై పబ్లికేషన్ ద్వారా ఆర్డరు వేసియున్నారు. కావున సదరు 2, 3, 4వ రెస్పాండెంట్స్ వారు ది.17-03-2023వ తేదీన ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ముందు ప్రత్యేకంగా కానీ లేదా మీ అడ్వకేటు ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియపరచడమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది: 17-03-2023

T.Bhairraju,
Advocate,
S.N.Puram, Vijayawada-11.

గ్రామ పంచాయతీ కార్యాలయం, అజ్జంపూడి

టెండరు ప్రకటన

ఆర్‌ఒసి నెం.3/2023 **తేదీ.04-03-2023**

కృష్ణాజిల్లా, గన్నవరం మండలం అజ్జంపూడి పంచాయతీ పరిధిలో దిగువ తెలిపిన కాంట్రాక్టు పద్ధతిపై పనులు చేయుటకు ఆసక్తి గల సీల్డు టెండర్లు కోరడమైనది. సదరు పనులు చేయుటకు ఆసక్తి గల వారు సీల్డు టెండర్లు గ్రామ పంచాయతీ కార్యదర్శికి లేదా వారి అనుమతి పొందిన వారికి సమర్పించవలెను. 2023-24 సంవత్సరానికి ది.01-04-2023 నుండి ది.31-03-2024 వరకు అనగా ఒక సంవత్సర కాలం, ప్రజారోగ్యం, వీధి దీపముల, నీటి సరఫరా నిర్వాహణ పనులు కాంట్రాక్టు ఏజెన్సీ పద్ధతిలో ముగ్గురు వ్యక్తుల సేవలు వినియోగించు కొనుటకు గానూ 13-03-2023వ తేదీన మధ్యాహ్నం 2.00 గంటకుపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శిగారిచే గానీ, వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం 2.30 గంటలకు అప్పటి వరకు హజరైన టెండరుదార్ల సమక్షంలో టెండర్లు తెరవబడును. టెండర్లలో పాల్గొనదలచిన వారు ముందుగా నిర్ణయించిన టెండర్ ధరావత్తు చెల్లించి టెండర్లలో పాల్గొనవచ్చును. మిగిలిన వివరాలకు కార్యాలయము పని చేయువేళల్లో తెలుసుకొనవలెను.రి

వ.నెం	పని వివరము	టెండరు కాలం	ధరావత్తు
01	పిడబ్ల్యుఎస్ ట్యాంకు ఆపరేటర్ ఒక వ్యక్తి	01-04-2023 నుండి 31-03-2024	ఒక్కవ్యక్తికి రూ.1000
02	పారిశుధ్య పనులకు ఇద్దరు వ్యక్తులకు	,,	ఒక్కవ్యక్తికి రూ.1000

ఎ.ఎస్.ఆర్.కోటేశ్వరరావు
పంచాయతీ కార్యదర్శి, అజ్జంపూడి
గన్నవరం మండలం

గ్రామ పంచాయతీ కార్యాలయం, బూతిమిల్లిపాడు

టెండరు ప్రకటన

ఆర్‌ఒసి నెం.3/2023 **తేదీ.04-03-2023**

కృష్ణాజిల్లా, గన్నవరం మండలం బూతిమిల్లిపాడు పంచాయతీ పరిధిలో దిగువ తెలిపిన కాంట్రాక్టు పద్ధతిపై పనులు చేయుటకు ఆసక్తి గల సీల్డు టెండర్లు కోరడమైనది. సదరు పనులు చేయుటకు ఆసక్తి గల వారు సీల్డు టెండర్లు గ్రామ పంచాయతీ కార్యదర్శికి లేదా వారి అనుమతి పొందిన వారికి సమర్పించవలెను. 2023-24 సంవత్సరానికి ది.01-04-2023 నుండి ది.31-03-2024 వరకు అనగా ఒక సంవత్సర కాలం, నీటి సరఫరా, నిర్వాహణ పనులు కాంట్రాక్టుపద్ధతిలో ఒక వ్యక్తి సేవలు వినియోగించుకొనుటకుగానూ 13-03-2023వ తేదీన మధ్యాహ్నం 3.30 గంటకు పంచాయతీ కార్యాలయంలోకార్యదర్శిగారిచే గానీ, వారి అనుమతి పొందిన వారి చేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం 4 గంటలకు అప్పటి వరకు హజరైన టెండరుదార్ల సమక్షంలో టెండర్లు తెరవబడును. టెండర్లలో పాల్గొనదలచిన వారు ముందుగా నిర్ణయించిన టెండర్ ధరావత్తు చెల్లించి టెండర్లలో పాల్గొనవచ్చును. మిగిలిన వివరాలకు కార్యాలయము పని చేయువేళల్లో తెలుసుకొనవలెను.

వ.నెం	పని వివరము	టెండరు కాలం	ధరావత్తు
01	పిడబ్ల్యుఎస్ ట్యాంకు ఆపరేటర్ ఒకవ్యక్తి	01-04-2023 నుండి 31-03-2024 వరకు	రూ.1000

ఎ.ఎస్.ఆర్.కోటేశ్వరరావు
పంచాయతీ కార్యదర్శి, బూతిమిల్లిపాడు
గన్నవరం మండలం

మహారాజశ్రీ నందిగామ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం.39/2022

బిట్వీన్ :-
చాపాబాల కోటేశ్వరరావు ...వాది
మరియు
బోడేపూడి కిరణ్ ...ప్రతివాది
ప్రతివాది : బోడేపూడి కిరణ్ తండ్రి నరసింహారావు, హిందు,వయస్సు 46 సం..లు, డోర్.నెం.13-267, కంచికచర్ల గ్రామం, మండలం, ఎన్‌టిఆర్ జిల్లా.

పై నెంబరు దావాలో ప్రతివాదికి శ్రీ కోర్టు వారి నుంచి దావా సమన్లు కొరకు ఎన్నిమార్లు బేటాలు కట్టినన్ను, సదరు దావా సమన్లు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున ది.9-3-2023వ తేదీన ఉదయం గం.10.30.ని.లకు మీరు కాని మీ తరపున న్యాయవాది కాని హాజరై, మీ ఆక్షేపణలు తెలియజేయగలరని, లేని యెడల శ్రీ కోర్టు వారు మీకు పరోక్షముగా తీర్మానించెదరని ఇందు మూలంగా తెలియజేయటమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేదీ : 9-3-2023
ది : **భండారు శుభాకరరావు,**
నందిగామ **న్యాయవాది, నందిగామ.**

మహారాజశ్రీ నందిగామ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారికోర్టులో
ఓఎస్.నెం.38/2022

బిట్వీన్
కోనా శ్రీనివాసరావు ...వాది
మరియు
బోడేపూడి కిరణ్ ...ప్రతివాది
ప్రతివాది : బోడేపూడి కిరణ్,తండ్రి నరసింహారావు, హిందు,వయస్సు 46 సంలు, డోర్‌నెం.13-267, కంచికచర్ల గ్రామం, మండలం, ఎన్‌టిఆర్ జిల్లా.

పై నెంబరు గల దావాలో ప్రతివాదికి శ్రీకోర్టు వారి నుంచి దావా సమన్లు కొరకు ఎన్ని మార్లు బేటాలు కట్టినన్ను సదరు సమన్లు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున ది.9-3-2023న ఉదయం గం.10.30.ని.లకు మీరు కాని, మీ తరుపున న్యాయవాది కాని హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలియజేయగలరని, లేని యెడల శ్రీ కోర్టు వారు మీకు పరోక్షముగా తీర్మానిచెందరని ఇందు మూలంగా తెలియజేయటమైనది. (శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది : 9-3-2023 ఇట్లు
ది : **భండారు శుభాకరరావు,**
నందిగామ **న్యాయవాది, నందిగామ.**

IN THE COURT OF THE HON□BLE IST ADDL. JUNIOR CIVIL JUDGE, VIJAYAWADA
E.P. 261/2022 In O.S. 497/2015

Between :
Shaik Nilofar W/o Imtiaz ... DHR
and
Jaheda Begum, W/o Sk. Magdum, R/o D.No. 8-12-53/54, Wynchipet, Vijayawada .... JDR

పై నెంబరు దావాలో యిందలి DHR తన యొక్క డిక్రీ బాకీ వసూలు నిమిత్తం యిందలి JDR అయిన మీపై పై నెంబరు ఇ.పి.ని పై కోర్టు యందు దాఖలు చేసియున్నారు. యిట్టి స్థితిలో పై తెలిపిన కోర్టు నుండి ఎన్నిసార్లు నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. యిట్టిస్థితిలో పై తెలిపిన ఇ.పి. ది. 16-3-2023వ తేదీనకు వాయిదా అయివున్నది. కావున మీరు ప్రత్యక్షంగా గానీ, లేక అడ్వకేటుగారి ద్వారా పై తెలిపిన కోర్టు యందు ఉదయం 10-30 గం.లకు హాజరు కాగలరు. లేనిచో మీ పరోక్షముగా తీర్మానించబడును.
వాయిదాతేది : 16-3-2023
పై కోర్టువారి అనుమతితో

టి.శ్రీనివాసరావు,
అడ్వకేట్,
విజయవాడ **మహాత్మాగాంధీరోడ్,**
తేది:4-3-2023 **బృందావన్ కాలనీ, విజయవాడ.**

గ్రామ పంచాయతీ కార్యాలయం, అల్లాపురం

టెండరు ప్రకటన

ఆర్‌ఒసి నెం.3/2023 **తేదీ.04-03-2023**

కృష్ణాజిల్లా, గన్నవరం మండలం అల్లాపురం పంచాయతీ పరిధిలో దిగువ తెలిపిన కాంట్రాక్టు పద్ధతిపై పనులు చేయుటకు ఆసక్తి గల సీల్డు టెండర్లు కోరడమైనది. సదరు పనులు చేయుటకు ఆసక్తి గల వారు సీల్డు టెండర్లు గ్రామ పంచాయతీ కార్యదర్శికి లేదా వారి అనుమతి పొందిన వారికి సమర్పించవలెను. 2023-24సంవత్సరానికి ది.01-04-2023 నుండి ది.31-03-2024 వరకు అనగా ఒక సంవత్సర కాలం, ప్రజారోగ్య పనుల నిమిత్తం ఆరుగురు వ్యక్తుల సేవలు, నీటి సరఫరా, నిర్వాహణ పనులు నిమిత్తం ఇద్దరు వ్యక్తుల సేవలు, వీధి దీపముల నిర్వాహణ పనులు నిమిత్తం ఒక వ్యక్తి సేవలకు కాంట్రాక్టు పద్ధతిలో తొమ్మిది మంది వ్యక్తుల సేవలు వినియోగించుకొనుటకుగానూ 13-03-2023వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు పంచాయతీ కార్యాలయంలోకార్యదర్శిగారిచే గానీ, వారి అనుమతి పొందిన వారి చేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం 1 గంటలకు అప్పటి వరకు హజరైన టెండరుదార్ల సమక్షంలోటెండర్లు తెరవబడును.టెండర్లలో పాల్గొనదలచిన వారు ముందుగా నిర్ణయించిన టెండర్ ధరావత్తు చెల్లించి టెండర్లలో పాల్గొనవచ్చును.మిగిలిన వివరాలకు కార్యాలయము పని చేయువేళల్లో తెలుసుకొనవలెను.

వ.నెం	పని వివరము	టెండరు కాలం	ధరావత్తు
01	పిడబ్ల్యుఎస్‌ట్యాంకు ఆపరేటర్ ఇద్దరు వ్యక్తులు	01-04-2023 నుండి 31-03-2024	ఒక్క వ్యక్తికి రూ.1000
02	వీధి దీపముల రిపేర్లకు ఒకరికి	,,	ఒక్కవ్యక్తికి రూ.1000
03	పారిశుధ్య పనులకు ఆరుగురు వ్యక్తులు	,,	ఒక్కవ్యక్తికి రూ.1000

ఎ.ఎస్.ఆర్.కోటేశ్వరరావు
పంచాయతీ కార్యదర్శి, అల్లాపురం
గన్నవరం మండలం.

గ్రామపంచాయతీ కార్యాలయం, కడవకొల్లు

ఉయ్యూరు మండలం

టెండరు ప్రకటన

తేది : 04-03-2023

కృష్ణాజిల్లా, ఉయ్యూరు మండలం, కడవకొల్లు గ్రామపంచాయతీలో కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ది. 01-04-2023 నుండి ది.31-03-2024 వరకు ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు ది. 15-03-2023వ తేదీ ఉదయం 11-00 గం.లకు కడవకొల్లు గ్రామపంచాయతీ కార్యాలయం నందు సీల్డు టెండర్లు పంచాయతీ కార్యదర్శి లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ స్వీకరించబడును. అదేరోజు ఉదయం 11-30 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును.

వ.నెం.	పనివివరము	పనికాలము	ధరావత్తు లేదా ఆ మేరకు ష్యూరిటీ
1.	గ్రామపంచాయతీలో మంచినీటి సరఫరా పథకం నిర్వహణకు ట్యాంకు వాచర్ పోస్టులు- 4	ది.01-04-2023 నుండి ది. 31-03-2024 వరకు	రూ.500/-
2.	గ్రామ పంచాయతీలో వీధి దీపముల నిర్వహణకు ఎలక్ట్రీషియన్ పోస్టు -1	ది.01-04-2023 నుండి ది. 31-03-2024 వరకు	రూ.500/-
3.	గ్రామ పంచాయతీలో పారిశుధ్య పనుల నిర్వహణ కు స్వీపరు పోస్టులు- 2	ది.01-04-2023 నుండి ది. 31-03-2024 వరకు	రూ.500/-

కార్యదర్శి నోట్ : 1) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి జీతములు చెల్లించబడును.

సం/- శ్రీమతి మంగినేని సుధారాణి
సర్పంచ్,
కడవకొల్లు గ్రామపంచాయతీ.

సం/- ఎం.ఎస్.కె.పరమాత్మ
పంచాయతీ కార్యదర్శి
కడవకొల్లు గ్రామపంచాయతీ.

మహారాజశ్రీ నందిగామ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓఎస్.నెం.44/2018

బిట్వీన్ :
వడ్లమూడి వీరభద్రరావు ...వాది
మరియు
గర్మిడి లక్ష్మయ్య ...ప్రతివాది
ప్రతివాది : గర్మిడి లక్ష్మయ్య తండ్రి పూర్ణయ్య, ఆటో డ్రైవరు, హిందు, వయస్సు : 35 సం.లు, తక్కెళ్లపూడి గ్రామం, నందిగామ మండలం, ఎన్‌టిఆర్ జిల్లా.

పై నెంబరు దావాలో ప్రతివాదికి శ్రీ కోర్టు వారి నుంచి దావా సమన్లు కొరకు ఎన్ని మార్లు బేటాలు కట్టినన్ను, సదరు దావా సమన్లు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున ది. 13-3-2023న ఉదయం గం.10.30.ని.లకు మీరు కాని, మీ తరపున న్యాయవాది కాని హాజరై, మీ ఆక్షేపణలు తెలియజేయగలరని, లేని యెడల శ్రీ కోర్టు వారు మీకు పరోక్షముగా తీర్మానించెదరని, ఇందు మూలంగా తెలియజేయటమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేదీ : 13-3-2023 ఇట్లు
ది : **భండారు శుభాకరరావు,**
నందిగామ **న్యాయవాదీ, నందిగామ.**

గ్రామపంచాయతీ కార్యాలయం, ఆకునూరు

ఉయ్యూరు మండలం

టెండరు ప్రకటన

తేది : 04-03-2023

కృష్ణాజిల్లా, ఉయ్యూరు మండలం, ఆకునూరు గ్రామపంచాయతీలో కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ది. 01-04-2023 నుండి ది.31-03-2024 వరకు ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు ది. 14-03-2023వ తేదీ ఉదయం 11-00 గం.లకు ఆకునూరు పంచాయతీ కార్యాలయం నందు సీల్డు టెండర్లు పంచాయతీ కార్యదర్శి లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ స్వీకరించబడును. అదేరోజు ఉదయం 11-30 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును.

వ.నెం.	పనివివరము	పనికాలము	ధరావత్తు
1.	గ్రామంలో పారిశుధ్య పనుల నిర్వహణకు 7 వ్యక్తుల సేవలు	ది.01-04-2023 నుండి ది. 31-03-2024 వరకు	రూ.1000/-
2.	గ్రామ పంచాయతీలో పి.డబ్ల్యు.ఎస్. స్కీము నిర్వహణ కొరకు (1) ఒక వ్యక్తి సేవలు	ది.01-04-2023 నుండి ది. 31-03-2024 వరకు	రూ.1000/-
3.	గ్రామ పంచాయతీ పరిధిలో వీధి దీపముల నిర్వహణ కొరకు (1) ఒక వ్యక్తి సేవలు	ది.01-04-2023 నుండి ది. 31-03-2024 వరకు	రూ.1000/-

కార్యదర్శి నోట్ : 1) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి జీతములు చెల్లించబడును.

సం/- జి.వసంతకుమార్
సర్పంచ్,
ఆకునూరు గ్రామపంచాయతీ.

సం/- ఎం.ఎస్.కె.పరమాత్మ
పంచాయతీ కార్యదర్శి
ఆకునూరు గ్రామపంచాయతీ.

నేడు బాల బాలికల ఫెన్సింగ్ జట్ల ఎంపిక

ప్రజాశక్తి-గన్నవరం

ఈనెల 10 నుంచి కాకినాడలోని లేడీస్ క్లబ్‌లోని ద్రోణ అకాడమీలో నందు జరగబోయే 9వ రాష్ట్రస్థాయి ఇంటర్ డిస్ట్రిక్ట్ సీనియర్ మెన్ అండ్ ఉమెన్ ఫెన్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా సీనియర్ ఫెన్సింగ్ టీం సెలెక్షన్స్ ఆదివారం సాయంత్రం 4 గంటల నుండి ఏలూరులోని కస్తూరిబాయి మున్సిపల్ పాఠశాల (వన్ టౌన్ వసంత మహల్ దగ్గర) ఎన్ఎస్ఎన్ఐఎస్ ఫెన్సింగ్ కోచ్ ఎన్.సి.హెచ్. రామ్ ఆధ్వర్యంలో జరుగుతాయి. ఈ పోటీల్లో పాల్గొనే ప్రతి ఫెన్సింగ్ క్రీడాకారుడు ఫెన్సింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారి వెబ్ సైట్‌లో తమ పేర్లు నమోదు చేసుకోవాల్సివుందని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి జి ఎస్ వి కృష్ణ మోహన్ తెలిపారు. మరిన్ని వివరాలకు చరవాణి : 6304252121, 8333032217లో సంప్రదించాలని కోరారు.

రుచిగా మధ్యాహ్న భోజనం

ప్రజాశక్తి-గన్నవరం (హనుమాన్ జంక్షన్)

బాపులపాడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న హెచ్ఎం నాగేశ్వరరావు

మధ్యాహ్న భోజనాన్ని ప్రధానోపాధ్యాయులు తోట నాగేశ్వరరావు శనివారం పరిశీలించారు. విద్యార్థులతోపాటు కలిసి ఆయన భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకం పాఠశాల లో సక్రమంగా కొనసాగిస్తున్నారని తినేటప్పుడు నోటికి రుచికరంగా కూడా చాలా బాగుందని మెచ్చుకున్నారు. ఇదే విధంగా అన్ని పాఠశాలలకు వెళ్లి మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు అందించే మెనూను పరిశీలిస్తామన్నారు.

భూసారంతోనే అధిక దిగుబడులు

ప్రజాశక్తి-గన్నవరం

ప్రకృతి వ్యవసాయంలో భాగంగా నవధాన్యాలను భూమిలో వేసి దున్నడం వల్ల భూసారం పెరిగి మంచి దిగుబడులు వచ్చే అవకాశం ఉందని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది డి.ఎస్.ఎ నాగరాజు అన్నారు. శోభనాద్రిపురం గ్రామంలో వ్యవసాయంలో నవధాన్యాలు వాడకం పై నిర్వహించిన ర్యాలీలో ఆయన మాట్లాడారు. నేలలో సూక్ష్మ పోషకాలు వృద్ధి చెంది భూసారం పెంచుకునేందుకు జనుము, జీలుగ, పచ్చిరొట్ట ఎరువులే కాకుండా ఇంకా 30 రకాల విత్తనాలను భూమిలో వేసి దున్నడం వల్ల భూసారం పెరిగి మంచి దిగుబడులు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు గంగా భవాని, విఒ లీడర్స్, ఎస్.హెచ్.జి సభ్యులు వి.ఒ.ఏ మణి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఎస్.డి.ఏ నాగరాజు, ఎల్2 డిజిటల్ కళ్యాణి, ఎంపీటీసీ భూలక్ష్మి, ఐసిఆర్‌పి లక్ష్మీ దుర్గా పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది, రైతులు

పుట్ట గొడుగుల్లా జల శుద్ధ కేంద్రాలు

ప్రజాశక్తి-చల్లపల్లి

తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం వస్తుండటంతో అనేక మంది ఇంటి వద్ద కాస్త చోటు ఉన్న వాళ్ళు మినరల్ వాటర్ ప్లాంట్ వైపు దృష్టి సారిస్తున్నారు. చల్లపల్లి మండలంలోని నడకుదురు, పాగోలు, లక్ష్మీపురం, చల్లపల్లిలో ఇస్లాంనగర్, ఎన్టీఆర్‌పార్కు వద్ద శుద్ధ జల కేంద్రాలు ఏర్పాటయ్యాయి. రూ.3 లక్షల పెట్టుబడితో శుద్ధ జల కేంద్రాన్ని ఏర్పాటు చేసుకొని, మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్నారు. ఇటీవల కాలంలో శుద్ధ జలం తోపాటు శీతల జలం కూలింగ్ వాటర్ సరఫరా చేస్తుండటంతో వీటికి మంచి గిరాకీ పెరిగి నిర్వాహకులకు మరింత ఆదాయం పెరిగింది. మండలంలో కొన్ని శుద్ధ జల కేంద్రాలు నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా పుట్టుకొస్తున్నాయి. సంబంధిత అధికారులు వాటి వైపు చూసిన దాఖలాలు లేవనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సహజంగా శుద్ధ జల కేంద్రం ఏర్పాటు చేయటానికి నిబంధనల ప్రకారం ఒక సెంటు స్థలం దానికోసం సాంకేతిక నిపుణులు ఉండటంతో పాటు ఐఎస్ఐ మార్కు తీసుకోవాల్సి ఉంది. ఇదంతా ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. నిబంధనలు పాటించకుండా తయారుచేసిన నీటిని తాగిన వారు పలు రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. కొన్ని శుద్ధ జల కేంద్రాలకు ఐఎస్ఐ సర్టిఫికెట్ కొన్నింటికి మాత్రమే ఉండటం కోసం కొసమెరుపు. అందులో కొన్నిటికి మాత్రమే అనుమతులు ఉన్నాయి. వాటర్ ప్లాంట్ నిర్వహణలో శుభ్రత కనిపించదు. కొందరు నీటిని శుద్ధి చేయకుండానే డబ్బాల్లో నింపుతూ ఉంటారు. నీళ్ల నింపే ట్యాంకులు ఏళ్ళ తరబడి వాడుతుండటంతో పాకుడు పేరుకొని పోయి ఉంటోంది. మరికొన్ని చోట్ల యంత్రాలు తుప్పు పట్టి ఆ పరిశుభ్రంగా ఉంటున్నాయి. ఇక వాటర్ తయారు చేసిన తేదీ గడువు వివరాలు నోటీస్ బోర్డులో మచ్చుకైనా కనపడవు. కొందరు మినరల్ వాటర్ ప్లాంట్ వ్యాపారులు వాటర్ ప్యాకెట్ లో నీటిని శుద్ధి చేయకుండానే నింపుతూ సరఫరా చేస్తుండటంతో ప్లాస్టిక్ వాసన వస్తోంది. పట్టణ, మండల ప్రాంతాల్లో అనుమతులు ఉన్న వాటర్ ప్లాంట్లలో వాడిన జార్లనే అంటే 20 లీటర్ల క్యాను మళ్లీ వాడుతున్నారు. సప్లై చేయడంతో పాటు ప్లాస్టిక్ పలుమార్లు వాడడంతో రోగాలు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని డాక్టర్లు ధృవీకరిస్తున్నారు. ప్లాంట్‌లో పనిచేసే వ్యక్తులు కనీస జాగ్రత్తలు పాటించాల్సివుంది. కొన్నిచోట్ల ఆ విధంగా జరగటం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆటోలో వినియోగదారుల ఇళ్ల వద్దకు వస్తూ క్యాను రూ.15 వసూలు చేస్తుండగా ప్లాంట్ దగ్గరైతే రూ.10 వసూలు చేస్తున్నారు. ఇది ప్రజలకు భారం గానే ఉండగా ప్లాంట్



నిర్వాహకులు ఇష్టమొచ్చినప్పుడల్లా ధరలు పెంచుతూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఇక దుకాణాదారులు 20 లీటర్ల క్యాను రూ.15కు కొనుగోలు చేస్తూ వారి దుకాణాల్లో మాత్రం లీటర్ రూ.5 అమ్ముతున్నారు. ఒక్కొక్క క్యాను రూ.100 రూపాయలు లాభం దుకాణాదారులు గడిస్తున్నారు. కూలింగ్ పేరుతో దందా చేస్తూ ప్రజల జేబులను కొల్లగొడుతున్నారు. శుద్ధ జల కేంద్రాల నిర్వాహకులు అనుమతులు తీసుకోకపోవటం వారికి ఆర్థిక భారమే ప్రధాన కారణంగా తెలుస్తోంది. సాధారణంగా ఐ ఎస్ ఐ. బి.ఎస్ లా అనుమతులు తీసుకోవాలంటే ముందుగా రూ.లక్ష ఖర్చవుతుంది తరువాత పర్యవేక్షణ కోసం ప్రతి నెలా రూ.10వేలు ఖర్చు చెల్లించాల్సి వస్తోంది. ఏడాది తర్వాత రూ.50 వేలు చెల్లించాల్సివుంది.

14న జనసేన ఆవిర్భావ దినోత్సవ సభ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

ఈనెల 14వ తేదీన మచిలీపట్నంలో జరగబోయే జనసేన 10వ ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ మచిలీపట్నం నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండి రామకృష్ణ కోరారు. స్థానిక




సమావేశంలో మాట్లాడుతున్న బండి రామకృష్ణ

జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం నియోజకవర్గ పరిధిలోని నాయకులు, సర్పంచులు, కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జు, జనసైనికులు, కార్యకర్తలు వీర మహిళలతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఇచ్చిన సువర్ణ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలన్నారు. రాష్ట్రంలో రూ.30 కోట్లు తన కష్టార్జితాన్ని రైతులకు పంచిన ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్ అని రామకృష్ణ తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ బందరు అభివృద్ధి జనసేన తోనే సాధ్యమని గత మూడు సంవత్సరాలుగా ఇంచార్జ్ బండి రామకృష్ణ చేస్తున్న సేవలవల్ల మచిలీపట్నం నియోజకవర్గానికి రాష్ట్ర పార్టీలో ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఈ సమావేశంలో గడ్డం రాజు,గళ్ళ తిమోతి, నరేష్, వంపు గడవల చౌదరి,సమీర్, కర్రి మహేష్, గుణ్ణం వాసు, మోకా రవి, వాసు, కొండ, తరుణ్, శివ, భాస్కరరావు, ఉడుముల బుజ్జి, సంపత్, రాజేష్, వాకలరావు, మణి బాబు, దాదా, వెంకటేశ్వరరావు, సుదర్శన్, పిచ్చేశ్వరరావు, చిరంజీవి, జన్ను నాగరాజు,శ్రీనివాసు, వీర మహిళలు భవాని,హేమశ్రీ, రంగమణి, ఉషారాణి ,వాణి యువనాయకులు ప్రసాద్ ,చక్రి, పవన్, రామ్ జ్యోతి, శ్రీకాంత్, యశ్వంత్,గణేష్, పద్మీరాజ్ ,వివేక్, మైఖేల్, నరసింహ,మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా నాంచారమ్మ గ్రామోత్సవం

ప్రజాశక్తి-మోపిదేవి

మోపిదేవి మండలం పెద్దప్రోలు గ్రామంలోని శ్రీ అద్దంకి నాంచారమ్మ అమ్మవారి



పూజల్లో పాల్గొన్న ఆలయ ప్రతినిధులు, అధికారులు

గ్రామోత్సవం కొనసాగుతోంది. ఈనెల 7న అమ్మవారి వార్షిక జాతర మహోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. ప్రతి సంవత్సరం అమ్మవారి గ్రామోత్సవం నిర్వహిస్తారు. గ్రామోత్సవం పురస్కరించుకొని అమ్మవారు ప్రతి ఇంటికి వెళ్ళగా భక్తులు అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి మొక్కుబడులు చెల్లించుకుంటారు. శనివారం అమ్మవారు గ్రామంలోని గౌడ బజారులో విశేష పూజలు అందుకున్నారు. మాజీ ఎంపీపీ, అవనిగడ్డ నియోజకవర్గం తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మొర్ల జయలక్ష్మి, చిదంబరం దంపతులు అమ్మవారికి నూతన పట్టు వస్త్రాలు అలంకరించి విశేష పూజలు నిర్వహించారు.

పట్టాభికి సంఘీభావం

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్(గన్నవరం)

గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం పై దాడి ఘటనలో రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు లో రాజమండ్రి సెంట్రల్ జైలు నుండి శనివారం ఉదయం బెయిల్‌పై విడుదలైన



హనుమాన్‌జంక్షన్‌లో కొమ్మారెడ్డికి స్వాగతం పలుకుతున్న నాయకులు

జాతీయ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్, రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్న, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి, మచిలీపట్నం పార్లమెంటు తెలుగుదేశం పార్టీ కమిటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి బాబూరావుకు హనుమాన్ జంక్షన్‌కు చెందిన టిడిపి నాయకులు స్వాగతం పలికారు. సీనియర్ తెలుగుదేశం పార్టీ నేత, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహకకార్యదర్శి గుండపనేని ఉమా వరప్రసాద్, కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు తదితరులు కలిసి సంఘీభావం తెలిపారు.

రక్తహీనతను తగ్గించుకోవాలి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

నిరుపేద మహిళలు రక్తహీనత సమస్యను నిర్మూలించాలంటే ప్రతి ఒక్కరూ పెరటి కోళ్లను పెంచుకొని వాటి ద్వారా ఉత్పత్తి అయ్యే కోడి గుడ్డును ఆహారంగా తీసుకుని



పెరటి కోళ్లను పరిశీలిస్తున్న ఎంపిపి కొడాలి సురేష్

నిర్మూలించుకోవాలని ఎంపీపీ కొడాలి సురేష్ అన్నారు. వైఎస్సార్ క్రాంతి పథం ఆధ్వర్యంలో స్వయం సహకార సంఘాల సభ్యులకు శనివారం పెరటి కోళ్లను ఎంపీపీ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో తల్లిపాల తర్వాత కల్తీ లేని ఆహారం ఏదైనా ఉందంటే అది కోడి గుడ్డు మాత్రమేనన్నారు. ప్రతి మహిళ ప్రతిరోజూ కోడిగుడ్డును ఆహారంగా తీసుకొని రక్తహీనతను నిరూపించుకోవాలని కోరారు. గుడ్లవల్లేరు మండలంలోని 17 గ్రామాల్లోని 70 మందికి యూనిట్లు పంపిణీ చేసినట్లు ఏపీఎం ఒ.సాంబమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసిలు కుంచే వెంకటేశ్వర్లు, లక్ష్మి, అంజలి, సవ్య మండల మహిళా సమైక్య సిబ్బంది, వివో ఏలు పాల్గొన్నారు.

మహిళలకు చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-గన్నవరం

మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా శనివారం గన్నవరం మండల పరిషత్ కార్యాలయంలో లీగల్ ఎయిడ్ కౌన్సిల్ దాసరి భాగ్యలక్ష్మి అధ్యక్షతన న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. ముఖ్య అతిథులుగా విచ్చేసిన గన్నవరం మండల లీగల్ సర్వీసెస్



మాట్లాడుతున్న జడ్జి జయలక్ష్మి

ఛైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి జయలక్ష్మి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి శిరీష వివిధ చట్టాల గురించి వివరించారు. మహిళల రక్షణకు ఉన్న ప్రత్యేక చట్టాలు, రాజ్యాంగం మహిళలకు కల్పించిన హక్కుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, న్యాయవాదులు విమల్ కుమార్, క్లైవ్, అంగన్వాడీ సభ్యులు, వెలుగు సభ్యులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విజయ ఫార్మసీ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : ఎనికేపాడులో గల ఎస్ఆర్కె ఫౌండేషన్ వారి విజయ మహిళ ఫార్మసీ కళాశాలలో 2022వ సంవత్సరంలో డిగ్రీ పూర్తి చేసిన బీ.ఫార్మసీ,ఫార్మా డి, ఎం. ఫార్మసీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం జరిగాయి . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇండియన్ ఫార్మసోటికల్ అసోసియేషన్ డాక్టర్. విద్యాధర్, బాపట్ల ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. గోపలకష్ణ మూర్తి లు హాజరైయ్యారు. విద్యార్థులు ఉద్యోగాల్లో చేరిన తరువాత ఒక్కొక్క మెట్టును అధిగమించి మంచి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. విద్యార్థులకు వారి డిగ్రీకి సంబంధించిన ధ్రువపత్రాలను ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొదటి రెండు స్థానాలకు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం తరపున శ్రీ బిఎస్ శ్రీ కష్ణ , ప్రిన్సిపల్ డాక్టర్ కే పద్మలత , వివిధ విభాగాలకు సంబంధించిన అధిపతులు పాల్గొన్నారు.

వికాస్‌లో ఆకట్టుకున్న 'వికసిత్ ఫెస్ట్ 2కె23'



ప్రజాశక్తి - విజయవాడరూరల్ : నున్నలో గల వికాస్ విద్యాసంస్థలలో రెండు రోజులపాటు జరిగిన వికసిత్ ఫేస్ట్ విద్యార్థులను అడ్డుకుంది. శనివారం అనేక కార్యక్రమలు జరిగాయి. వివిధ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పలు రకాల సాంస్కతిక ప్రదర్శన లు ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ చైర్మన్ నరెడ్ల సత్య నారాయణరెడ్డి ఉత్తమ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్.బి. రమణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లా డుతు ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల ఆలోచనలు, నూతన ఆవిర్కాష ణలకు ఎంతగానో ఉపయో గపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫెస్ట్ కన్వీనర్ బి వి రెడ్డి , బి. సురేష్, ఎస్. కిషోర్ బాబు, విద్యార్థులు పాల్గోన్నారు.



కనకదుర్గ ఆలయ ట్రస్ట్‌బోర్డు సభ్యులకు సన్మానం

ప్రజాశక్తి-విజయవాడ : రాష్ట్రంలోనే ఎంతో ప్రాచుర్యం పొందిన కనకదుర్గ ఆలయం ట్రస్ట్ బోర్డు సభ్యులుగా నియామకం పొందిన చింతా సింహాచలం (చిన్న), కట్టా సత్తయ్యలను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ టి జమల పూర్ణమ్మ నేతృత్వంలో స్థానిక ఠాగూర్ గ్రంథాలయంలో శాలువా కప్పి, పూలమాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...చిత్తశుద్ధితో ఆలయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు టి ఆనందరావు, నాయకులు పాల్గొన్నారు.

కంచికచర్లలో మసీదు ప్రారంభం

ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్ల వసంత కాలనీలో నూతనంగా నిర్మించిన మసీదును శనివారం ముస్లిం మత పెద్దలు ప్రారంభించారు. నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు, ఏఎంసీ మాజీ ఛైర్మన్ నన్నపనేని లక్ష్మినారాయణ, పట్టణ వైసిపి అద్యక్షుడు, గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు, వైసిపి నాయకులు మస్జిద్ సందర్శించి, మత పెద్దలకు శుభాకాంక్షలు తెలిపారు.

చార్టర్డ్ అకౌంటెంట్స్ అసోసియేషన్ ప్రారంభం



ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆంధ్రప్రదేశ్ ఛార్టడ్ అకౌంటెంట్స్ అసోసియేషన్ ఆవిర్భావ సభ నగరంలోని రఘురామవేదికలో శనివారం సాయంత్రం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిఎఐ సెంట్రల్ కౌన్సిల్ సభ్యులు దయానివాస్ శర్మ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆడిట్ రంగంలో వస్తున్న మార్పులను, వాటికి అనుగుణంగా ఛార్టడ్ అకౌంటెంట్లు ఏవిధంగా వ్యవహరించాలో తెలియచేశారు. ఛార్టడ్ అకౌంటెంట్లకు ఎంతో అవసరమైన డిజిటలైజేషన్ ప్రాధాన్యత గురించి దానికి సంబంధించిన న్యాయమైన విషయాలను తెలియచేశారు. సంస్థ అధ్యక్షురాలు సిఎ డాక్టర్ వై.నాగవల్లి మాట్లాడుతూ సిఎ రంగంలో వస్తున్న మార్పులు, కొత్త కొత్త విధానాలు చట్టాలు గురించి తెలియచేయడంతో పాటు అసోసియేషన్ ఆవిర్భావం దాని ప్రాధాన్యత గురించి ఛార్టడ్ అకౌంటెంట్లకు తెలియచేశారు. ఈకార్యక్రమంలో సెంట్రల్ కౌన్సిల్ సభ్యులు ముప్పాళ్ల శ్రీధర్, సంస్థ వైస్ ప్రెసిడెంట్ బి.వి.యస్.లింగమూర్తి, కార్యదర్శి కౌతా వెంకట సుబ్బారావు, ఉప కార్యదర్శి వేమూరు వీర పవన్‌కుమార్, కోశాధికారి సుబ్రహ్మణ్యం, కార్యవర్గ సభ్యులు డి.వేణు పలువురు ఛార్టడ్ అకౌంటెంట్లు పాల్గొన్నారు.

అక్రమ వెంచర్లు తొలగింపు

ప్రజాశక్తి -నందిగామ : నందిగామ నగర పంచాయతీ పరిధిలో 65వ నెంబరు జాతీయ రహదారి పక్కన అంబారుపేట రోడ్డు పక్కన ప్రభుత్వ నియమ నిబంధనలు విరుద్ధంగా వేసిన వెంచర్స్ ను శనివారం సిఆర్డిఏ అధికారులు తొలగించారు. వెంచర్స్ లో వేసిన తారు రోడ్డు లు, రాళ్ళు తొలగించారు. నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ భర్త మండవ పిచ్చయ్య నియమ నిబంధనలు ఉల్లంఘించి వెంచర్స్ వేయటంతో అధికారులు స్పందించి రాళ్ళు, తారురోడ్లు ధ్వంసం చేయటం నందిగామ పట్టణంలో చర్చానీయాంశంగా మారింది. ఇటీవల రాఘవాపురం డొంకలో మునేరు పక్కన వేసిన వెంచర్స్ ను కూడా సిఆర్డిఏ అధికారులు రాళ్ళు తొలగించారు. నందిగామ పట్టణంలో పలు చోట్ల నియమ నిబంధనలు విరుద్ధంగా వెంచర్స్ వేసి అమాయక ప్రజలకు ఎక్కువ ధరలకు విక్రయించటం జరుగుతుంది.

గౌస్ మొహిద్దీన్‌కు అభినందనలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఎన్టీఆర్ జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మెన్ షేక్ గౌస్ మొహిద్దీన్‌ను శనివారం నగరంలోని అనేకమంది వైఎస్ఆర్ సిపి శ్రేణులు పెద్ద ఎత్తున కలిసి అభినందనలు తెలిపారు. గత రెండు రోజుల నుండి వందలాదిగా ఆయన నివాసానికి వెళ్లి గౌస్ మొహిద్దిన్‌కు పుష్పగుచ్చాలతో అభినందించారు. వైఎస్ఆర్ సిపి ప్రస్థానంలో ఆదినుండి జగన్ వెంట నడిచిన సీనియర్ నాయకుడు గౌస్ మొహిద్దిన్ అని, ఆయనకు పదవి రావడం అందరికీ సంతోషదాయకమని వారు తెలిపారు. అలాగే సీఎం వైఎస్ జగన్‌కి, పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావుకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సిపి నాయకులు నజీర్, రసూల్, ప్రభు, సురేష్, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.



పులిహోర పంపిణీ చేస్తున్న ఈవో

దుర్గగుడిలో శత చండీయాగం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవస్థానంలో మూడవ రోజు శనివారం ఉదయం 8.00 గంటలకు రుద్ర హవనము, చండీ హోమం, మూల మంత్ర హవనములు, నిత్యార్చన, నీరాజనం, మంత్ర పుష్పము, ప్రసాద వితరణ నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. అలాగే సాయంత్రం 6.30 గంటల నుండి నీరాజనం, మంత్రపుష్పము, ప్రసాద వితరణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ, ట్రస్ట్ బోర్డు సభ్యులు కట్టా సత్తయ్య, బుద్దా రాంబాబు, బచ్చు మాధవీక్రిష్ణ, మారం వెంకటేశ్వర రావు, స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ పాల్గొన్నారు. దేవస్థానమునకు విచ్చేసిన భక్తులందరూ ఈ యాగ కార్యక్రమాలను ఆద్యంతం వీక్షించి తీర్థ ప్రసాదములను స్వీకరించారు.

దుర్గమ్మ దర్శనం చేసుకున్న సిఎం కార్యదర్శి రేవు ముత్యాలరాజు

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దర్శనార్థం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యదర్శి రేవు ముత్యాలరాజు దంపతులు శ్రీ అమ్మవారి దర్శనార్థం శనివారం ఆలయానికి విచ్చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ స్వాగతం పలికి శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు.

మద్యం మత్తు ఎంత పనిచేసింది..!!

మద్యం మత్తు ఎంత పనిచేసింది..!! మద్యం మహమ్మారి ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది కుటుంబాలను ఛిద్రం చేస్తోంది. మరెంతో మంది జీవితాలను రోడ్డున పడేస్తోంది. అనేక మందిని బలితీసుకుంటోంది. తాజాగా మద్యం తాగి సరదాగా గడుపుదామనుకున్న ముగ్గురు ప్రాణాలు పోవడానికి పరోక్షంగా కారణమైంది. మూడు కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపిన మద్యం నిషా ఎటువంటి దుష్పరిణామాలకు దారితీస్తుందో ఈ సంఘటన రుజువు చేస్తోంది. ప్రజలను మద్యానికి దూరంగా ఉంచే చర్యలు తీసుకుంటామని, దశలవారీగా మద్యాన్ని నిషేధిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం ఆ వైపుగా అడుగులు వేస్తున్న దాఖలాలు కనిపించడంలేదు. నిషేధం మాట దేవుడెరుగు...మద్యం ధరలు పెంచితే వినియోగం తగ్గుతుందని మభ్యపెడుతున్న ప్రభుత్వం ప్రజల ఆదాయాలను మాత్రం భారీగా కొల్లగొడుతోంది. మద్యం విక్రయాల ద్వారా భారీగా ఆదాయం పొందుతోంది. ఎందరో జీవితాలను ఛిన్నాభిన్నం చేస్తోంది.







కృష్ణా జిల్లా పెనమలూరు మండలం చోడవరం ఘాట్ వద్ద గురువారం రాత్రి నదిలోకి దిగిన విజయవాడకు చెందిన ముగ్గురు స్నేహితులు అబ్దుల్ రహీం బాషా, షేక్ ఖాలీషా, కిరణ్ ప్రాణాలను పోగొట్టుకోవడం ఆయా కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. మంచి స్నేహితులైన వారు తరచూ కలుసుకుంటారు. వారంలో రెండు మూడుసార్లు కలిసి మాట్లాడుకుంటారు. ఒకరి కష్టసుఖాలను మరొకరు పంచుకుంటూ, ఎవరి ఇంట్లో శుభకార్యం జరిగినా ఒకే కుటుంబంలా కలిసిపోయి, కుల మతాలు వేరైనా కలిసిమెలిసి ఉండే ఆ ముగ్గురు స్నేహితుల సరదా కాస్తా విషాదంగా మారింది. అజిత్‌సింగ్‌నగర్‌కు చెందిన రహీం బాషా (30)కు భార్య సమీర, కుమార్తెలు జారా, స్వరహ ఉన్నారు. సమీరాను ప్రేమ వివాహం చేసుకున్న బాషా పెద్దకుమార్తె జారా పేరుతో డాబాకొట్ల సెంటర్లో రెస్టారెంట్ నడుపుతున్నాడు. 20 రోజుల క్రితం జారా ఓణీల వేడుకను కూడా రైల్వే ఇనిస్టిట్యూట్లో ఘనంగా నిర్వహించారు. జారా ఆరో తరగతి, చిన్న కుమార్తె స్వరహ మూడో తరగతి చదువుతున్నారు. క్రీస్తురాజపురం ప్రాంతానికి చెందిన షేక్ ఖాలీషా (30) అలియాస్ పండు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. నాగమణి అలియాస్ ఫర్హానాను ప్రేమించి పెళ్లి చేసుకున్న ఖలీషాకు ఇద్దరు కుమార్తెలున్నారు. ఓ హోటల్ మేనేజర్‌గా పనిచేస్తున్న కస్తూరిబాయిపేటకు చెందిన తాళ్లూరి కిరణ్ తన మరదలిని వివాహం చేసుకున్నాడు. వారికి ఐదేళ్ల కుమారుడు ఉన్నాడు. ఇటీవల బాషా పెద్ద కుమార్తె జారా ఓణీల వేడుక జరగడం, బాషా కొత్తగా స్కార్పియో కారు కొనుగోలు చేయడం వంటి ఆనందకర పరిణామాల నేపథ్యంలో ముగ్గురు స్నేహితులూ సరదాగా గడపాలనుకున్నారు. బాషా కొత్తగా కొనుగోలు చేసిన స్కార్పియో కారులో ముగ్గురూ మద్యం సీసాలతో బయలుదేరి గురువారం రాత్రి 8 గంటలకు పెనమలూరు మండలం చోడవరం ఘాట్ వద్దకు వెళ్లారు. దహన సంస్కారాలు చేసే ఆ ప్రాంతంలో వాహనాన్ని ఆపి తమ వెంట తెచ్చుకున్న మద్యాన్ని తాగారు. ఆ తర్వాత బాషా తన రెస్టారెంట్లో పనిచేసే అజగర్‌కు ఫోన్ చేసి బిర్యానీ తీసుకురమ్మన్నాడు. బిర్యానీ తీసుకుని ఘాట్ వద్దకు వచ్చిన అజగర్‌తోపాటు అక్కడ ఉన్న ముగ్గురు మళ్లీ మద్యం తాగారు. తర్వాత బాషా, ఖాలీషా, కిరణ్ ఈత కోసమని నదిలోకి దిగారు. అజగర్‌ను కూడా రమ్మని బాషా అడిగాడు. కానీ అతను నిరాకరించడంతో రేపటి నుంచి

వీక్షణం

పనిలోకి రావద్దని ఆగ్రహం వ్యక్తం చేశాడు. దీంతో అజగర్ అక్కడి నుంచి వెళ్లిపోయాడు. ఆ తర్వాత ముగ్గురు స్నేహితులు నదిలో ఈత కొడుతూ మునిగిపోయారు. కిరణ్, ఖాలీషాకు ఈత వచ్చినా మద్యం మత్తులో ఉండడం, బాగా చీకటిగా ఉండడం, వీటికితోడు ఈతకు దిగిన నదిలో లోతు ఎక్కువగా ఉండడం వంటి కారణాలతో ప్రాణాలు విడిచారు. చివరికి మృత్యువులోనూ ఒకరికొకరు తోడుగా ఒక్కటిగా కలిసి వెళ్లిపోయారు. ఈ ఘటన అందరినీ కలిచివేసింది. కుటుంబ సభ్యులను అయోమయంలోకి నెట్టింది. వారి కుటుంబాల్లో విషాద ఛాయలు అలముకున్నాయి. మృతులను కడసారి చూసేందుకు వచ్చిన బంధువులు, మిత్రులు, కుటుంబ సభ్యుల రోదనలు, ఆర్తనాదాలు చూపరులను కలచివేస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం మద్య నిషేధంవైపు అడుగులు వేస్తే ఎన్నో కుటుంబాలకు మేలు జరుగుతుంది.

- ఎం.బి.నాథన్